అక్షర విజేత
Email: vijethatelugudaily@gmail.com
రిపోర్టర్స్ కావలెను
అనతి కాలంలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ పాఠకుల హృదయాలలో చెరగని ముద్రవేసుకుంటున్న మీ మా 'అక్షర విజేత' సమగ్ర తెలుగు దిన పత్రిక యందు రెండు తెలుగు రాష్ట్రాలలో జిల్లాల వారీగా ఎడిషన్లను ప్రారంభిస్తున్న దిన పత్రిక అక్షర విజేత కి తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో ఈ క్రింది జిల్లాల నుంచి జిల్లా బ్యూరో ఇంచార్జీలు, స్టాఫ్ రిపోర్టర్‌లు, నియోజకవర్గ వారీగా ఆర్‌సీ ఇంచార్జీలు, మండలాల వారీగా విలేఖర్లు కావలెను.
హైదరాబాద్, అదిలాబాద్, జనగాం, జయశంకర్ భూపాలపల్లి, జోగులాంబ గద్వాల్, కామరెడ్డి, కరీంనగర్, కొమురంభీం, మహబూబ్‌నగర్, మంచిర్యాల, మెదక్, ములుగు, నిర్మల్, నాగర్ కర్నూల్, నారాయణ పేట్, నిజామాబాద్, రాజన్న సిరిసిల్ల, సంగారెడ్డి, సిద్దిపేట, వికారాబాద్, యాదాద్రి భువనగిరి, వనపర్తి, పెద్దపల్లి, వరంగల్ రూరల్, చిత్తూరు, కర్నూల్, విజయవాడ, గుంటూరు, శ్రీకాకుళం, నెల్లూరు, కడప, విజయనగరం, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, కృష్ణ, ప్రకాశం, అనంతపురం, విశాఖపట్నం
బి. అనిల్‌కుమార్, ఎడిటర్
77028 66885

తెలుగు జాతీయ దినపత్రిక
# అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITER
7702866885
9059324231
RNI TELTEL/2021/81079
తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com
కావలెను
విజేత ఛానల్‌లో పని చేయుటకు రెండు తెలుగు రాష్ట్రాల నుండి విలేకరులు, యాంకర్లు, న్యూస్ ఎడిటర్లు, కంటెంట్ రైటర్స్, కెమెరా మెన్, మరియు స్టూడియోలో పనిచేయుటకు స్త్రీ & పురుష సిబ్బంది కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యత ఉంటుంది.
సంప్రదించుటకు : 7702866885, 9059324231

సంపుటి: 04 సంచిక: 167 హైదరాబాద్ సంపాదకులు బి. అనిల్ కుమార్ 17 బుధవారం జులై 2024 పేజీలు: 8 వెల: రూ. 6/-

# మరో 10 మంది రెడీ?



## గ్రేటర్‌పై ఫోకస్ పెట్టిన కాంగ్రెస్

## పార్టీ మారేందుకు సిద్ధమైన అలంపూర్ ఎమ్మెల్యే

## ఆగమ్యగోచరం కారు పార్టీ పరిస్థితి

## జెండా మోసెనాయకుడెవరూ... ఆందోళనలో పార్టీ ద్వితియశ్రేణి నాయకులు, కార్యకర్తలు

> గద్వాల నుంచి బీఆర్ఎస్ ఎమ్మెల్యేగా విజయం సాధించిన బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ఇటీవల తన గురువు అయిన మంత్రి జూపల్లి కృష్ణారావు ద్వారా కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. ఇక.. పార్టీ బాధ్యతలు మోయాల్సిన అలంపూర్ నుంచి బీఆర్ఎస్ ఎంఎల్ఏగా విజయం సాధించిన విజయుడు, ఎంఎల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి కూడా త్వరలో కాంగ్రెస్ పార్టీలో చేరనున్నట్లు టాక్ వినిపిస్తోంది. అదే జరిగితే జోగులాంబ గద్వాల జిల్లాలో కారు పార్టీ పూర్తిగా ఖాళీ అయినట్లే. .దీనితో జిల్లాలో బీఆర్ఎస్ జెండా మోసే నాయకుడేవరనే సందేహాలు వ్యక్తమౌతున్నాయి.

హైదరాబాద్, జూలై 16, పదేళ్ల పాటు గులాబీ పార్టీకి కంచుకోటగా ఉన్న ఆ ఖిల్లా ఇప్పుడు ఖాళీ అవుతోంది. కనీసం జెండా మోసే నాయకుడు లేరన్నట్లుగా పరిస్థితి మారింది. ఇప్పటికే ఒకరొకరు హస్తం గూటికి చేరగా.. మరో 10 మంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీలో చేరనున్నట్లు వార్తలు గుప్పుమంటున్నాయి. అదే జరిగితే పార్టీ పరిస్థితి ఏంటని గులాబీనేతలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.జోగులాంబ గద్వాల జిల్లా పదేళ్లుగా ఃఖీకు కంచుకోటగా ఉండేది. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోక వచ్చిన తర్వాత సీన్ పూర్తిగా మారిపోయింది. ఉద్యమపార్టీగా, తెలంగాణ సాధించిన పార్టీ అని చెప్పుకున్న నేతలు.. పదేళ్ల అధికారంలో తిరుగులేని విధంగా తమ హవా సాగించారు. గులాబీ జెండాను రెపరెపలాడించిన బీఆర్ఎస్ పరిస్థితి గద్వాల జిల్లాలో అగమ్యగోచరంగా మారింది. ఉమ్మడి జిల్లాలోని 14 అసెంబ్లీ నియోజకవర్గాల్లో 12 కాంగ్రెస్ పార్టీ దక్కించుకుంటే రెండు నియోజకవర్గాల్లో బీఆర్ఎస్ విజయం సాధించింది. అలంపూర్ నుంచి ఎలాంటి గుర్తింపు లేని అభ్యర్థి విజయుడి విజయం రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది.గద్వాల నుంచి బీఆర్ఎస్ ఎమ్మెల్యేగా విజయం సాధించిన బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ఇటీవల తన గురువు అయిన మంత్రి జూపల్లి కృష్ణారావు ద్వారా కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. ఇక.. పార్టీ బాధ్యతలు మోయాల్సిన అలంపూర్ నుంచి బీఆర్ఎస్ ఎంఎల్ఏగా విజయం సాధించిన విజయుడు, ఎంఎల్సీ చల్లా

మిగతా 2లో

అభివృద్ధి సంక్షేమంపై

# దృష్టి సారించాలి



## ఉద్యాన పంటలపై గిరిజనులకు అవగాహన కల్పించాలి

## వనం మహోత్సవంలోనాటే మొక్కలు 50 ఏండ్ల ఫలసాయం ఉండాలి

## శాంతిభద్రల పట్ల రాజీ పడొద్దు

## కలెక్టర్లు, ఎస్పీలకు సీఎం రేవంత్ హితవు

హైదరాబాద్: ఆయా జిల్లాలో వనరులు, ప్రాంత పరిస్థితుల ఆధారంగా ప్రతి కలెక్టర్ ఒక్కో ఫ్లాగ్‌షిప్ కార్యక్రమానికి రూపకల్పన చేసి అమలు చేయాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. ఆయా కార్యక్రమాలపై కలెక్టర్ల ముద్ర స్పష్టంగా ఉండాలన్నారు. కలెక్టర్లు, ఎస్పీలతో జరిగిన సదస్సులో భోజనవిరామం అనంతరం పలు అంశాలపై సీఎం రేవంత్ రెడ్డి వారికి మార్గనిర్దేశనం చేశారు. ఆరు గ్యారెంటీల అమలును కలెక్టర్లు సీరియస్ గా తీసుకోవాలని, సంక్షేమ కార్యక్రమాలకు ప్రాధాన్యం ఇవ్వాలని పేర్కొన్నారు. జాతీయ రహదారులకు భూ సేకరణలో జాప్యం జరుగుతుండడంతో వ్యయం పెరుగుతోందని, సంక్షేమంతో పాటు అభివృద్ధి పైనా దృష్టి సారించాలన్నారు.

2


అప్పు కట్టేందుకు

# అప్పు తెచ్చుకోవాలా

## అప్పు ఎప్పుడు పుట్టాలి..? ఎప్పుడు కట్టాలి..? ఎప్పుడు మీరు జమ చేయాలి..?

## మాజీ మంత్రి హరీశ్‌రావు

2



కాంగ్రెస్ ప్రభుత్వం జారీ చేసిన పంటల రుణమాఫీ మార్గదర్శకాలపై మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. రెండు లక్షలకు పైగా అప్పున్న రైతులు, ఆ అప్పును కడితేనే రుణమాఫీ చేస్తం అంటున్నారు. అంటే అప్పు మాఫీ కోసం బయట మూడు రూపాయలకు మళ్లా అప్పు తెచ్చుకునే పరిస్థితి. అప్పు కట్టేందుకు అప్పు తెచ్చుకో అన్నట్లుంది అని హరీశ్‌రావు పేర్కొన్నారు.

# సాగర్.. డేంజర్ బెల్స్

## అప్రమత్తమైన అధికార యంత్రాంగం... లోతట్టు ప్రాంతాల వారిగా అప్రమత్తంగా ఉండాలని హెచ్చరిక



హైదరాబాద్, జూలై 16, తెలంగాణ వ్యాప్తంగా విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. హైదరాబాద్ లో కూడా నిన్న పలుచోట్లు భారీ వర్షం కురిసింది. ఈ నేపథ్యంలో హుస్సేన్ సాగర్ లో నీటి మట్టం చాలా కాలం తర్వాత గరిష్ఠ స్థాయికి చేరుకుంది. దీంతో జీహెచ్ఎంసీ అధికారులు అప్రమత్తమయ్యారు. డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్, శానిటేషన్ సిబ్బందిని హుటాహుటిన రంగంలోకి దించారు. హుస్సేన్ సాగర్ గరిష్ఠ నీటిమట్టం 514.75 మీటర్లు కాగా... ప్రస్తుత నీటిమట్టం 513.41 మీటర్లుగా ఉంది. మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, జీహెచ్ఎంసీ కమిషనర్ ఆమ్రపాలి పరిస్థితిని సమీక్షించారు. లోతట్టు ప్రాంతాల్లో ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా అన్ని జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. లోతట్టు ప్రాంతాల్లో ఉంటున్న వారు జాగ్రత్తగా ఉండాలని

మిగతా 2లో

# నిరుద్యోగులకు క్షమాపణ చెప్పే రోజు తీసుకొస్తాం..

## తెలంగాణ ప్రభుత్వ అరాచకాలు దేశం మొత్తానికి తెలుస్తాయి..

## కడుపు మంటతో ఢిల్లీకి వచ్చి దీక్ష చేస్తున్నాం.

## రాహుల్ గాంధీ ఇంటిని తప్పకుండా ముట్టడిస్తాం...

## సీఎం రేవంత్‌కు మోతీలాల్ హెచ్చరిక




నిరుద్యోగులకు క్షమాపణ చెప్పే రోజు తీసుకువస్తాం.. సీఎం రేవంత్ పై నిరుద్యోగ జేఏసీ నాయకుడు మోతీలాల్ నాయకు స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. ఈ ఢిల్లీ సాక్షిగా.. నువ్వు మోకాళ్ల మీద కూర్చొని నిరుద్యోగులకు క్షమాపణ చెప్పే రోజు తీసుకువస్తామని తేల్చిచెప్పారు. జంతర్ మంతర్ నిరుద్యోగులు దీక్ష చేపట్టారు.

2

నిరుద్యోగుల సమస్యలపై ఎంపీ ఆర్. కృష్ణయ్య

# అఖిలపక్షం నిర్వహించండి..



రాష్ట్రంలోని నిరుద్యోగుల సమస్యలపై అఖిలపక్ష సమావేశం నిర్వహించాలని సీఎం రేవంత్‌ని రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య కోరారు. నిరుద్యోగుల ఉద్యమాలపై నిర్బంధం సరికాదు అని కృష్ణయ్య పేర్కొన్నారు. నిరుద్యోగులపై లాఠీచార్జ్ చేయడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు.

2

తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

### సాగర్ డేంజర్ బెల్స్

సూచించారు. హైదరాబాద్ లో 8.9 సెంటీమీటర్ల వర్షపాతం నమోదయింది. వరదనీటి కారణంగా పలు ప్రధాన రహదారులపై అక్కడక్కడ ట్రాఫిక్ జామ్ అయింది. దీని కారణంగా వాహనదారులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొన్నారు ఆదివారం సాయంత్రం కురిసిన భారీ వర్షంతో హైదరాబాద్ లోని హుస్సేన్ సాగర్ నీటి మట్టాలు దాదాపు పూర్తి స్థాయికి చేరుకున్నాయి. డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్, శానిటేషన్ డిపార్ట్‌మెంట్ సిబ్బంది నగరంలోని పలు ప్రాంతాల్లో నీటి నిల్వలను తొలగించేందుకు కృషి చేస్తున్నారు. హైదరాబాద్ నగరంలో రాత్రి 10 గంటల వరకు సగటున 8.9 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది. రహదారులపై భారీగా వరద నీరు చేరింది. ట్రాఫిక్ ఎక్కడికక్కడ నిలిచిపోయింది. లోతట్టు ప్రాంతాలు పూర్తిగా జలమయమయ్యాయి. కొన్ని చోట్ల కార్లు, ఆటోలతో పాటు ద్విచక్ర వాహనాలు వరదలో కొట్టుకుపోయాయి.

### నిరుద్యోగుల సమస్యలపై అఖిలపక్షం నిర్వహించండి..

హైదరాబాద్ : రాష్ట్రంలోని నిరుద్యోగుల సమస్యలపై అఖిలపక్ష సమావేశం నిర్వహించాలని సీఎం రేవంత్ రెడ్డిని రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య కోరారు. నిరుద్యోగుల ఉద్యమాలపై నిర్భందం సరికాదు అని కృష్ణయ్య పేర్కొన్నారు. నిరుద్యోగులపై లాఠీచార్జ్ చేయడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. నీలం వెంకటేశ్ ఆధ్వర్యంలో జరిగిన నిరుద్యోగ జేఏసీ సమావేశంలో ఆర్ కృష్ణయ్య పాల్గొని మాట్లాడారు. ఈ సమా వేశంలో విద్యార్థి నాయకులు వేముల రామకృష్ణ, గోరేగే మల్లేష్, మోదీ రాందేవ్, మధుసూదన్ రావు, శివకృష్ణ, వీరన్న, మణికంఠ, గోరేగే మల్లేష్ ప్రసంగించారు.

### అప్పు కట్టేందుకు అప్పు తెచ్చుకోవాలా

హైదరాబాద్: కాంగ్రెస్ ప్రభుత్వం జారీ చేసిన పంటల రుణమాఫీ మార్గదర్శకాలపై మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ‵రైతుకు అప్పు ఎప్పుడు పుట్టాలి..? ఎప్పుడు కట్టాలి..? ఎప్పుడు మీరు జమ చేయాలి..? ఎంత ఆలస్యం జరుగుతుందో తెలుసా..? ఇలాంటి షరతులు అవసరం లేదు. మీరు ఇచ్చే రెండు లక్షల రుణమాఫీ చేయాలి. ఈ పథకం స్వల్పకాలిక పంట రుణాలకు వర్తిస్తుందనడం దారుణం. అంటే దీర్ఘకాలిక పంటలకు లేదన్నట్లు.. బత్తాయి తోట, మామిడి తోట, ఫాం ఆయిల్ ఇలాంటి పంటలకు రుణమాఫీ లేదు. అంటే దాదాపు పది లక్షల ఎకరాలకు రుణమాఫీ లేనట్టే అని హరీశ్‌రావు పేర్కొన్నారు. రీషెడ్యూల్ చేసుకున్న వారికి రుణాలు వర్తించవు అన్నారు. తీవ్రంగా రైతులు నష్టపోయినప్పుడు, కరువు పరిస్థితులు ఉన్నపుడు, వరదలు వచ్చి పంట పొలాలు కొట్టుకుపోయినప్పుడు రీషెడ్యుల్ చేస్తారు. నిజానికి వారే ఇంకా ఎక్కువ ఇబ్బందుల్లో ఉన్నవారు. వారికి రుణమాఫీ లేదని చెప్పడం దుర్మార్గం. సకాలంలో తీసుకున్న అప్పులు కట్టిన వారికి మొండి చేయి చూపడం సరికాదు. దీన్ని కూడా ఆలోచించాలి. రైతును సానుభూతితో చూడాలి. రుణమాఫీ వారికి కూడా చేయాలని కోరుతున్నాం అని హరీశ్‌రావు చెప్పారు. రుణమాఫీ అమలుకు స్టార్టింగ్ డేట్ ఉండదు.. ఎండింగ్ డేట్ ఉంటుంది. మేము అలాగే చేశాం. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం డిసెంబర్ 12, 2018 కంటే ముందు తీసుకున్న రుణాలకు వర్తించదు అంటున్నారు. ఇలా కొందరు రైతులకు కోత పెట్టినట్లే కదా. ఇది తీవ్రమైన అన్యాయం. అసలు వడ్డీ కలిపి రెండు లక్షలు మాఫీ చేస్తం అన్నారు అని హరీశ్‌రావు మండిపడ్డారు.

### అంగన్వాడీలకు గుడ్ న్యూస్

**హైదరాబాద్, జూలై 16**తెలంగాణ అంగన్వాడీ టీచర్లు, హెల్పర్లకు రాష్ట్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. ఇకపై పదవీ విరమణ పొందే అంగన్వాడీ టీచర్లకు రూ.2 లక్షలు, హెల్పర్లకు లక్ష రూపాయల చొప్పున రిటైర్మెంట్ బెనిఫిట్స్ ను ప్రకటించింది. మంగళవారం రహమత్ నగర్లో జరిగిన అమ్మపాట ? అంగన్వాడీ బాట కార్యక్రమంలో మంత్రి సీతక్క పాల్గొన్నారు. అక్కడే ఆమె ఈ ప్రకటన చేశారు. అంగన్వాడీలు, హెల్పర్ల రిటైర్మెంట్ సమయంలో బెనిఫిట్స్ అందజేస్తామని స్పష్టం చేశారు. దీనిపై రెండు మూడ్రోజుల్లో జీఓ జారీ చేస్తామని, అంగన్వాడీలకు ప్రభుత్వం ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటామని స్పష్టం చేశారు.

### మరో పదిమంది రెడీ ?

వెంకట్రామిరెడ్డి కూడా త్వరలో కాంగ్రెస్ పార్టీలో చేరనున్నట్లు టాక్ వినిపిస్తోంది. అదే జరిగితే జోగులాంబ గద్వాల జిల్లాలో కారు పార్టీ పూర్తిగా ఖాళీ అయినట్లే. .దీనితో జిల్లాలో బీఆర్ఎస్ జెండా మోసే నాయకుడేవరనే సందేహాలు వ్యక్తమౌతున్నాయి. అలంపూర్ నియోజకవర్గానికి ఓ ప్రత్యేకత ఉంది. ఇక్కడ పార్టీల కన్నా వ్యక్తుల ప్రభావమే ఎక్కువ. ఆ వ్యక్తులు ఎటు వైపు మొగ్గు చూపితే ఆ పార్టీలదే విజయం. ఇప్పుడు పరిస్తితులు పూర్తిగా మారిపోతున్నాయట. తాజా రాజకీయాల నేపథ్యంలో అన్ని మండలాల్లోనూ కొనసాగుతున్న నేతలంతా ఇప్పుడు అయోమయంలో పడ్డారట. పార్టీపై పట్టు ఉన్నవారంతా వెళ్లిపోతే తమ పరిస్థితి ఏంటనే ఆలోచనలో ఉన్నట్లు సమాచారం, మాజీ ఎంపీ మంద జగన్నాధంతో పాటు అలంపూర్ ఎంఎల్ఏ టికెట్ కోసం చివరి వరకూ ప్రయత్నించిన మాజీ ఎంఎల్ఏ అబ్రహం కాంగ్రెస్ గూటికి చేరారు. తరువాత జరిగిన పరిణామాల్లో మంద జగన్నాధం.. కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. ప్రస్తుతం మళ్లీ బీఆర్ఎస్ వైపు చూస్తున్నారు. మరోవైపు.. మాజీ ఎంఎల్ఏ అబ్రహం కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటూ వచ్చారు. పార్లమెంటు ఎన్నికలకు ముందు ప్రవీణ్ కుమార్ బీఎస్పీకి రాజీనామా చేసి.. బీఆర్ఎస్‌లో చేరి నాగర్ కర్నూల్ ఎంపీ అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయారు. ఇప్పుడు చల్లా విజయుడు పార్టీ మారితే నియోజకవర్గ బరువు బాధ్యతలు ప్రవీణ్ కుమార్ తీసుకుంటారా.. తిరిగి మంద జగన్నాధానికి ఇస్తారా అనే చర్చ సాగుతోంది. తాజాగా గులాబీ అధినేతకు షాక్ ఇచ్చేందుకు మరికొంతమంది ఎమ్మెల్యేలు సిద్ధమయ్యారు. ప్రత్యేకించి గ్రేటర్‌లో ఆపరేషన్ ఆకర్ష్‌పై ఫోకస్ పెట్టారు. త్వరలోనే కుత్భుల్లాపూర్ ఎమ్మెల్యే వివేకానంద్‌గౌడ్, ఉప్పల్ ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి, ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి కారు దిగనున్నారు. అదేబాటలో కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ లు ఉన్నారు. ఎమ్మెల్యేల వలసల్ని ఆపేందుకు కేసీఆర్ చేస్తున్న బుజ్జగింపులు పనిచేయడం లేదు. నియోజకవర్గ అభివృద్ధే ముఖ్యమని ప్రజాప్రతినిధులు తేల్చి చెబుతున్నారు. త్వరలో మరో 17 మంది చేరికతో కాంగ్రెస్‌లో బీఆర్ఎస్ఎల్పీ విలీనం కానుంది. అటు అసెంబ్లీలో ఇప్పటికే కాంగ్రెస్ బలం 75కు చేరింది.

# నిరుద్యోగులకు క్షమాపణ చెప్పే రోజు తీసుకువస్తాం..

**న్యూఢిల్లీ** : తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై నిరుద్యోగ జేఏసీ నాయకుడు మోతీలాల్ నాయకు స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. ఢిల్లీ గడ్డ నుంచి చెబుతున్నా.. ఈ ఢిల్లీ సాక్షిగా.. నువ్వు మోకాళ్ల మీద కూర్చొని నిరుద్యోగులకు క్షమాపణ చెప్పే రోజు తీసుకువస్తామని మోతీలాల్ తేల్చిచెప్పారు. ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద తెలంగాణ నిరుద్యోగులు దీక్ష చేపట్టారు. ఈ దీక్ష వేదిక నుంచి మోతీలాల్ మీడియాతో మాట్లాడారు. మా డిమాండ్లు పరిష్కారం అయ్యేంత వరకు ఇక్కడ్నుంచి కదలం. రోజురోజుకు మా సంఖ్య పెరుగుతూనే ఉంటుంది. నీ ప్రభుత్వం మెడలు వంచి తగిన బుద్ధి చెప్పకపోతే మేం నిరుద్యోగులమే కాదు. నిరుద్యోగుల సత్తా ఏంటో చూపిస్తాం. రాబోయే రోజుల్లో రేవంత్ సర్కార్‌ను అధఃపాతాళానికి తొక్కుతాం అని మోతీలాల్ హెచ్చరించారు. కాంగ్రెస్ మేనిఫెస్టోలో చెప్పిన హామీలను నెరవేర్చాలని వివిధ మార్గాల్లో నిరుద్యోగులు ప్రభుత్వానికి ప్రతిపాదనలు ఇచ్చారు. నిరుద్యోగులు దీక్షలు, ధర్నాలు చేపట్టారు. నేను కూడా తొమ్మిది రోజుల పాటు ఆమరణ నిరాహార దీక్ష చేశాను. అయినా ప్రభుత్వం స్పందించలేదు. టీజీపీఎస్సీ ముట్టడించాం.. అయినా కదలిక లేదు. నిరుద్యోగుల సమస్యలు పరిష్కరించాల్సింది పోయి.. నిరసనలు తెలుపుతున్న నిరుద్యోగులపై లాఠీలు ఝులిపించింది కాంగ్రెస్ ప్రభుత్వం. చివరకు కవరేజీకి వచ్చిన మీడియా ప్రతినిధులపై కూడా పోలీసులు చేయి చేసుకున్నారు. ప్రజా పాలన అని చెబుతూ అశోక్‌నగర్, దిల్‌సుఖ్‌నగర్‌లో పోలీసులు అరాచకాలు సృష్టించారు. చివరకు ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద దీక్షకు దిగినం. తెలంగాణలో అయితే పోలీసులతో మన ఉద్యమాలను నియంత్రిస్తారు. మీడియాను అడ్డుకుంటారు. మనల్ని హాస్టళ్ల నుంచి బయటకు రానివ్వరు. జంతర్ మంతర్ వద్ద మనం నిరసన తెలిపితే.. తెలంగాణ ప్రభుత్వ అరాచకాలు దేశం మొత్తానికి తెలుస్తాయని మోతీలాల్ పేర్కొన్నారు. నిరుద్యోగుల సమస్యలపై సోయిలేని రేవంత్ రెడ్డి నా క్యారెక్టర్‌ను అవహేళన చేశారు. నేను గ్రూప్ -1, 2, 4 పరీక్షలను రాశాను. కావాలంటే ఆధారాలు ఇదిగో.. గ్రూప్-1 ఎగ్జామ్ రాయకపోతే హాల్ టికెట్‌పై సంతకం ఎలా చేస్తారు సన్నాసి..? రంగులు పూయడం నీకు అలవాటు ఉంది.. మాకు రంగులు పూయడం అలవాటు లేదు. మా వెనుకాల ఏ పార్టీ రాజకీయ నాయకుడు లేడు. కడుపు మంట మండి 9 రోజులు ఆమరణ నిరాహార దీక్ష చేసి, రాస్తారోకోలు నిర్వహించి, టీజీపీఎస్సీ, డీఎస్సీ కార్యాలయాన్ని ముట్టిడి చేశాం. అయినా కూడా ప్రభుత్వం స్పందించకపోవడంతో కడుపు మంటతో ఢిల్లీకి వచ్చి దీక్ష చేస్తున్నాం అని మోతీలాల్ స్పష్టం చేశారు. నిరుద్యోగులకు న్యాయం జరగాలి. ఇవాళ తెలంగాణలో 34 లక్షల మంది నిరుద్యోగులు ఉన్నారు. వారి సమస్యలు పట్టించుకోకుండా నిరుద్యోగులు ముదిరిపోయిన బెండకాయలు అని మాట్లాడుతున్నడు రేవంత్ రెడ్డి. నిరుద్యోగులు నిరసనలు చేయట్లేదు అంటున్నరు. నిరుద్యోగుల విషయంలో రేవంత్ రెడ్డికి ఎంత బాధ్యత ఉందో.. రాహుల్ గాంధీకి కూడా అంతే బాధ్యత ఉంది. రాహుల్ గాంధీ ఇంటిని తప్పకుండా ముట్టడిస్తాం. నిరుద్యోగుల ఓట్ల కోసం చిక్కడపల్లి లైబ్రరీకి వచ్చి మాట్లాడిన సన్నాసి రాహుల్ గాంధీ. మేం డిల్లీకి వచ్చి దీక్ష చేస్తున్నప్పటికీ రాహుల్ గాంధీకి కనువిప్పు కలగడం లేదు. గ్రూప్-2, 3 పోస్టులు పెంచాలని డిమాండ్ చేస్తున్నాం. మీరు చెప్పిన హామీలనే నెరవేర్చాలని డిమాండ్ చేస్తున్నాం. నిరుద్యోగుల ఉద్యమం పతాకస్థాయికి చేరుకునే సరికి ఏదో రకంగా నీరుగార్చుతున్నారు రేవంత్ రెడ్డి. మనలో మనకే గొడవలు పెట్టే ప్రయత్నం చేస్తుండు. టీజీపీఎస్సీ ముట్టడి రోజు గ్రూప్స్ పోస్టుపోన్ చేస్తామని ప్రకటించి మోసం చేశాడు. మళ్లీ ఇప్పుడేమో మంత్రులకు ప్రతిపాదనలు ఇవ్వండంటూ మరోసారి మోసం చేసేందుకు రేవంత్ యత్నిస్తున్నాడని మోతీలాల్ మండిపడ్డారు.

### అభివృద్ధీ సంక్షేమంపై దృష్టి సారించాలి.

**హైదరాబాద్:** ఆయా జిల్లాలో వనరులు, ప్రాంత పరిస్థితుల ఆధారంగా ప్రతి కలెక్టర్ ఒక్కో ఫ్లాగ్‌షిప్ కార్యక్రమానికి రూపకల్పన చేసి అమలు చేయాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. ఆయా కార్యక్రమాలపై కలెక్టర్ల ముద్ర స్పష్టంగా ఉండాలన్నారు. కలెక్టర్లు, ఎస్పీలతో జరిగిన సదస్సులో భోజనవిరామం అనంతరం పలు అంశాలపై సీఎం రేవంత్ రెడ్డి వారికి మార్గనిర్దేశనం చేశారు. ఆరు గ్యారెంటీల అమలును కలెక్టర్లు సీరియస్ గా తీసుకోవాలని, సంక్షేమ కార్యక్రమాలకు ప్రాధాన్యం ఇవ్వాలని పేర్కొన్నారు. జాతీయ రహదారులకు భూ సేకరణలో జాప్యం జరుగుతుండడంతో వ్యయం పెరుగుతోందని, సంక్షేమంతో పాటు అభివృద్ధి పైనా దృష్టి సారించాలన్నారు. జిల్లా మంత్రులు, ఇన్ ఛార్జి మంత్రుల కార్యక్రమాలకు సరైన ఏర్పాట్లు చేయాలని సూచించారు. అటవీ భూముల్లో పండ్ల మొక్కలు నాటడం వలన ఓ వైపు గిరిజనులకు ఆదాయం, మరో వైపు పచ్చదనం పెంపొందుతుందని సీఎం రేవంత్ రెడ్డి అభిప్రాయపడ్డారు. గిరిజనులకు ఆదాయం లేక పోడు వ్యవసాయంపై ఆధారపడుతున్నారని, వారికి పట్టాలు ఇచ్చిన భూముల్లో మామిడి, సీతాఫలం, జామ వంటి పండ్ల మొక్కలు నాటిస్తే సీజన్ల వారీగా పండ్ల ద్వారా ఆ కుటుంబాలకు ఆదాయం వస్తుందన్నారు. మూడు నుంచి నాలుగేళ్లలో పంట వచ్చే హైబ్రిడ్ మొక్కలకు ప్రాధాన్యం ఇవ్వాలని సీఎం సూచించారు. ఆదాయం ఉన్నప్పుడు ఆ చెట్లనే వారే రక్షిస్తారని, మరోవైపు పచ్చదనం ఉంటుందని సీఎం తెలిపారు. పలు అటవీ ప్రాంతాల్లో ఎకరాల కొద్దీ ఖాళీ ఉందని, డ్రోన్ల ద్వారా ఏరియల్ సర్వే చేయించాలని ముఖ్యమంత్రి సూచించారు. అనంతరం అక్కడ భూసార పరీక్షలు చేయించి ఆ నేలల్లో పెరిగే పండ్ల మొక్కలు నాటించాలని ఆదేశించారు. తద్వారా కోతుల సమస్యకు కొంత పరిష్కారం లభిస్తుందని సీఎం అన్నారు.

మన దగ్గర ఆదిలాబాద్ జిల్లాలోనూ అటవీ ప్రాంతం ఉన్నా పులులు సంచారం లేదని, వాటికి అవసరమైన ఆవాసం, నీటి సౌకర్యం కల్పిస్తే అటవీ పర్యాటకం పెంపొందించవచ్చన్నారు. వన మహోత్సంలో మనం నాటే మొక్కలు 50 ఏళ్ల పాటు ఫలసాయం అందించేలా ఉండాలన్నారు. కలెక్టర్లు నెలకోసారి అటవీ ప్రాంతాల్లో పర్యటించాలని సీఎం ఆదేశించారు. గతంలోలా ప్రభుత్వ భూమి లభ్యత లేనందున ప్రాజెక్టు కట్టలు, కాలువ కట్టలు, రహదారుల వెంట తాటి, ఈత చెట్లు నాటాలని, మూడు, నాలుగేళ్లలో గీత వృత్తిదారులకు ఆదాయం వచ్చేలా హైబ్రిడ్ మొక్కలు నాటాలని ఆదేశించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వసతిగృహాలు ఒకే చోట ఉండేందుకు వీలుగా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ను ఏర్పాటు చేస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ప్రతి నియోజకవర్గంలో 20 నుంచి 25 ఎకరాల్లో ఈ స్కూళ్లు ఏర్పాటు చేస్తామని, నియోజకవర్గంలో రహదారులకు అనుసంధానంగా ఉండే గ్రామాలు, పట్టణాల్లో వాటికి స్థలాల ఎంపిక చేయాలని సీఎం సూచించారు. ఎవరు ముందుగా స్థలాలు ఎంపిక చేస్తే వారికి వెంటనే నిధులు విడుదల చేస్తామని హామీ ఇచ్చారు. విద్యారంగానికి తాము ప్రాధాన్యం ఇస్తున్నామని, ఇప్పటికే అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీలతో బడుల్లో మౌలిక వసతులు మెరుగుపర్చామని సీఎం రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. మధ్యాహ్న భోజనం మరింత మెరుగ్గా అందించేందుకు హరేకృష్ణ మూవ్‌మెంట్ వంటి సంస్థల సహకారం తీసుకునే అంశంపై అధ్యయనం చేయాలని విద్యా శాఖ అధికారులకు సీఎం సూచించారు. రాష్ట్రంలో శాంతిభద్రతల పరిరక్షణ విషయంలో రాజీపడొద్దని పోలీసు అధికారులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఫ్రెండ్లీ పోలీసింగ్ బాధితులతోనే కానీ నేరస్థులతో కాదనే విషయం గుర్తుంచుకోవాలన్నారు. పబ్బుల విషయంలో టైమింగ్ పెట్టొచ్చని, ఆంక్షల పేరుతో రాత్రి వేళల్లో స్ట్రీట్ ఫుడ్ పెట్టుకునే వారిని ఇబ్బంది పెట్టవద్దని హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ కమిషనర్ లకు ముఖ్యమంత్రి సూచించారు. గతేడాది కన్నా నేరాలు తగ్గాయని పోలీసు అధికారులు వివరించారు. గణాంకాలతో ఆ వివరాలను మీడియాకు తెలియజేయాలని సీఎం సూచించారు.

తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్నాటక

# తుక్కుగూడ శ్రీ చైతన్య స్కూల్ లో హరితహారం

మొక్కలను తుక్కుగూడ ప్రధాన వీధుల గుండా ర్యాలీ

పాఠశాల ప్రిన్సిపాల్ప్రకాష్ నాధ్

డీన్ వెంకటయ్య




**అక్షర విజేత మహేశ్వరం**శ్రీ చైతన్య స్కూల్ ఆధ్వర్యంలో ఘణంగా హరితహారం మహేశ్వరం నియోజకవర్గం తుక్కుగూడ మున్సిపల్ లో శ్రీ చైతన్య పాఠశాలలో హరితహారం కార్యక్రమం ఘణంగ నిర్వహించారు. స్మార్ట్ లివింగ్ ప్రోగ్రాంత భాగంగా "గ్రీన్ ఇండియా మిషన్ థైమ్విద్యార్థులందరూ మొక్కలను పట్టుకొని పట్టణం అంత నినాదాలు చేస్తు ర్యాలీని నిర్వహించారు.అనంతరం పాఠశాల ఆవరణలో మొక్కలను నాటారు. పాఠశాల ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ప్రకాష్ నాధ్ మాట్లాడుతూ జీవ కోటికి అవసరం అనప్రాణవాయువును ఆహరును అందించే చెట్లనునరక రాదని వాటిని పెంచాలని సూచించారు. డీన్ వెంకటయ్యమాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ పుట్టిన రోజు వేడుకతోభాగంగా చెట్లను నాటాలని సూచించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన ఎజియంకా ఖాసిం అలీ మాట్లాడుతూ, ఇలాంటి మహత్తర కార్యక్రమానికి రూపకల్పన చేసిన శ్రీ చైతన్య విద్యాసంస్థల చెర్మన్ మల్లెం పాటి శ్రీధర్ శ్రీవిద్య కిప్రత్ఞతలను తెలిపారు.అకాడమిక్ కో ఆర్డినేటర్రమేష్, విద్యార్థుల చేత చెట్లను నాటించారు.ఈ ఈ కార్యక్రమంలో ఎఓ నర్సింహ,టీచర్లు, ప్రశాంతి ప్రశాంతి, అరుణ, నరెందర్, రజిత,రూబీ ,శ్రీశైల, పి.ఇ.టి ప్రభాకర్ అకౌంటెంట్ శివతదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతంచేశారు.

# చైర్మన్ హెూదాలో తొలిసారిగా రాయల ఖమ్మం రాక..

ఘన స్వాగతం పలికిన కాంగ్రెస్ శ్రేణులు..

పైనంపల్లి నుంచి ఖమ్మం వరకు భారీ ర్యాలీ..

**అక్షర విజేత నేలకొండపల్లి** గిడ్డంగులను రైతులకు అందుబాటులోకి తెస్తా..రాయల నాగేశ్వరరావు ......రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ హెూదాలో తొలి సారిగా ఖమ్మం వస్తున్న రాయల నాగేశ్వరరావు కు జిల్లా సరిహద్దు నేలకొండపల్లి మండలం పైనంపల్లి వద్ద కాంగ్రెస్ శ్రేణులు గజ మాలతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిడ్డంగులను రైతులకు అందుబాటులోకి తీచుకొస్తా అన్నారు.తనపై నమ్మకం ఉంచి నాకు పదవి ఇచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కు జిల్లా మంత్రులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. తాను రైతు బిడ్డగా రైతులకు అందుబాటులో ఉండి సేవలందిస్తానన్నారు. మరిన్ని నూతన గిడ్డంగులు నిర్మించేందుకు కృషి చేస్తానని రాయల నాగేశ్వరరావు అన్నారు. అనంతరం భారీ బైక్ ర్యాలీతో నేలకొండపల్లి మీదుగా ముదిగొండ మండలం వెంకటాపురం లోని పంక్షన్ హాల్ కు చేరుకున్నారు. అక్కడ తన మాతృ మూర్తి రాయల కమలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఖమ్మం నగరంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం సంజీవరెడ్డి రెడ్డి భవన్ కు చేరుకున్న రాయల..అక్కడ కొద్దిసేపు కార్యకర్తలతో ముచ్చటించారు. అక్కడ నుంచి మామిళ్లగూడెం లోని వివిసి పంక్షన్ హాల్లో బంధు, మిత్రులు ఏర్పాటు చేసిన అభినందన సభలో రాయల పాల్గొన్నారు...



# అబలల మాన ప్రాణ రక్షణకై సిద్ధం కండి డి . హరినాథ్

**అక్షర విజేత :చింతలపూడి** రాష్ట్రంలో మహిళలు పసి పిల్లలపైఅత్యాచారాలు హత్యలు పరంపర పెరిగిపోతోందనిమహిళ హెూం మంత్రిగా గత ప్రభుత్వంలోనూ నేడు ఉన్నప్పటికీ అరికట్ట లేకపోవడం రాష్ట్రంలో దిగజారుతున్న శాంతి భద్రతలకు అద్దం పడుతోందని సిపిఐ ఎంఎల్ లిబరేషన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డి హరినాథ్ విమర్శించారు. సమాజంలో పేట్రేగిపోతున్న విష సంస్కృతి మద్యం గంజాయి లాంటి నల్ల మందును అరికట్ట లేకపోవడంతో యువకులను వ్యసనాల వైపుకు మళ్లించి పెడ ధోరణులు పట్టే విధంగా పాలకుల విధానాలు దోహదపడుతున్నాయని, . బెంగుళూరు తరహారేవ్ పార్టీలు, పోర్న్ సైట్స్ ప్రసార సాధనాల్లో అశ్లీల ప్రసారాలు నిలిపివేయాలి, సంపూర్ణ మధ్య నిషేధం అమలు చేయాలని హరినాథ్ డిమాండ్ చేశారు.విజయనగరం జిల్లా లో శనివారం జరిగిన సంఘటన మానవ సమాజం సిగ్గుతో తలదించుకునేలా ఉంది. తాత వరసైన ఎరకందొర ఆరు నెలల పసికందు ను తాగిన మైకంలో అత్యాచారం చేయటంతో అభం శుభం తెలియని పసికందు వేసిన అరుపులతో కేకలతో తల్లి పరుగున రావడం అప్పటికే బిడ్డకు రక్తస్రావం కావడం జరిగిందని హరినాథ్ విచారం వ్యక్తం చేశారు. ప్రియురాలి కోసం సొంత భార్యాబిడ్డలను వైద్యుడు అయిన భర్తే చంపటం అత్యంత కిరాతకమైన సంఘటన ఖమ్మం జిల్లా ఏన్కూరు మండలం రామ్ నగర్ కు చెందిన కుమారి ని రఘునాధపాలెం బావోజీ తండా బోడా ప్రవీణ్ విషపు ఇంజక్షన్ చేసి దారుణంగా చంపటం కూతుర్లను కృత్రిక ,కృషిక ముక్కునోరుమూసి చంపటం అత్యంత హేయమైన చర్యగా హరినాథ్ అభివర్ణించారు.గాంధీజీ కోరుకున్నట్లుఅర్ధరాత్రి ఒంటరిగా స్త్రీ నడిరోడ్డుపై నడిచే పరిస్థితి లేదు, పట్ట పగలు కూడా రక్షణ లేకుండా పోయిందని, నిర్భయ నుండి దిశ వరకు ఎన్ని చట్టాలు చేసినా నేరస్తులు పేట్రేగిపోతున్నారు. జగన్మోహన్ రెడ్డి పాలనలో. 30 వేల మందికి పైగా బాలికలు అదృశ్యం అయ్యారని గుండెలు బాదుకున్న నేతలు అధికారం చేపట్టిన తర్వాత రాష్ట్రంలో గత పరిస్థితిని అధిగమించకపోతే భవిష్యత్తు సమాజం ప్రశ్నిస్తుందని హరినాథ్ హెచ్చరించారు . ఉద్యోగినుల పట్ల లైంగికవేధింపులు రాజకీయ నాయకుల నుండి అధికారుల నుండి ఎక్కువయ్యాయి. రాజకీయ ప్రత్యర్థులను ఎదుర్కొనే క్రమంలో మహిళలను బలి పశువులను చేస్తున్నారు. ఏపీలో విజయ్ సాయి రెడ్డిపైఆరోపణలలో ఒక మహిళను అడ్డు పెట్టుకోవటం వాటిని తిప్పికొట్టే ప్రయత్నంలో విజయసాయిరెడ్డితన నిర్దోషిత్వాన్ని నిరూపించుకునే క్రమం కన్నా జర్నలిస్టులపై నోరు పారేసుకోవటం విజ్ఞత కాదని హరినాథ్ హితవుచెప్పారు.శాంతి అనే ఆదిమ జాతికి చెందిన మహిళపై భర్త మదన్మోహన్ ఆరోపణ నేపథ్యంలో మహిళలని కించపరిచే విధంగా వివిధ ప్రసార సాధనాల్లో వ్యాఖ్యానాలు బాధాకరంగా ఉన్నాయన్నారు. మణిపూర్ లాంటి సంఘటనలు, మల్ల యుద్ధ క్రీడాకారులు రెజ్లర్ల పై జరిగిన దాడులు మతోన్మాద ఫాసిస్ట్ పాలనలో పురుషాధిక్య సమాజంలో స్త్రీలపై జరుగుతున్న అణిచివేతకు ప్రత్యక్ష సాక్ష్యంగా హరినాథ్ పేర్కొన్నారు. బిల్ కిస్ భాను రేప్ కేసులో ఒకే కుటుంబానికి చెందిన 8 మందిని వారిలో ముగ్గురు ఆడపిల్లలు ఒక పసిక కందు నేలకేసి కొట్టి చంపిన 11 మంది ముద్దాయిలను విడుదల చేసి అట్టహాసంగా దండలతో ఊరేగించి సత్కరించిన మోడీ పాలనలో స్త్రీలకు రక్షణ లేకుండా పోయిందని హరినాథ్ విచారం వ్యక్తం చేశారు. స్వేచ్ఛ సమానత్వం కోసం మహిళల రక్షణ కోసం పోరాడాల్సిన సమయం ఆసన్నమైందని హరినాథ్ విజ్ఞప్తి చేశారు.

## సరితమ్మ ను కలిసిన బసాపురం మహిళలు

**అక్షర విజేత గద్వాల్ బ్యూరో** గద్వాల పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాజీ జెడ్పి చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మ ను గట్టు మండలం బసాపురం గ్రామానికి చెందిన మహిళలు కలిసి డ్వాక్రా మహిళా లోనూ మంజూరు పట్ల గట్టు బ్యాంకు అధికారులు నిర్లక్ష్యం వ్యవహరిస్తున్నారని సరితమ్మ దృష్టికి తీసుకు వచ్చారు... సరితమ్మ స్పందించి వెంటనే చరవాణి ద్వారా బ్యాంకు మేనేజర్ కు మట్లాడగా బ్యాంక్ లో ఎలాంటి సమస్య లేదని, డ్వాక్రా మహిళా అధికారుల వద్ద పెండింగ్లో ఉందని, త్వరితగతిన పూర్తి చేసి రుణాలు మంజూరు చేస్తామన్నారు...



## ఎస్సై ని సన్మానించిన లక్ష్మీపురం కాంగ్రెస్ నాయకులు



**అక్షర విజేత దుగ్గొండి**దుగ్గొండి మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్ కు బదిలీపై విచ్చేసి నూతన ఎస్సైగా బాధ్యతలను స్వీకరించిన నీలోజు వెంకటేశ్వర్లను లక్ష్మీపురం కాంగ్రెస్ గ్రామ పార్టీ ఆధ్వర్యంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు కన్నం చిరంజీవి తో పాటుగా కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి పూలే బొకే శాలువాతో సన్మానించారు. గ్రామం మాజీ సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తొగరు స్వామి స్వామి గౌడ్ విద్యాసాగర్ గౌడ్ మురళి గౌడ్ ఆరోగ్యం నాయకులు కార్యక్రమంలో పాల్గొన్నారు,

## ఆట పాట బడి- అంగన్వాడీ బడి



**అక్షరవిజేత బచ్చన్నపేట** :కొడవటూర్ గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాల్లో చేర్పించాలని, వారి భవిష్యత్తు కు పునాది వేయాలని అంగన్వాడీ టీచర్ శ్యామల గ్రామంలోని తల్లితండ్రులను కోరారు. అంగన్వాడీ కేంద్రాలకు అర్హత కలిగిన పిల్లలను నమోదు చేయాలని గ్రామంలో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్ అనూష, ఎస్ఎంసి చైర్మన్ బి.నిర్మల, డబ్ల్యూహెచ్ నర్సమ్మ, అలాగే గ్రామంలోని చిన్నపిల్లల తల్లులు పాల్గొన్నారు

## వన మహెూత్సవాన్ని దిగ్విజయం చేయండి.

**అక్షరవిజేత, దేవరకొండ టౌన్** దేవరకొండ పట్టణంలోని



జూనియర్ బాలుర కళాశాల ఆవరణంలో మున్సిపల్ సిబ్బంది వారు ఏర్పాటు చేసిన హరిత వన మహెూత్సవ కార్యక్రమంలో ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డి మరియు మున్సిపల్ సిబ్బందితో కలిసి మొక్కలు నాటిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హరితవనాలు ఎంతో అవసరమని, వనాలను పెంచాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ప్రజలను భాగస్వామ్యం చెయటం కోసమే మొక్కలు నాటే కార్యక్రమం చెపట్టామన్నారు.దేవరకొండ నియోజక వర్గంలో అధిక మొత్తంలో మొక్కలు నాటడమే లక్ష్యంగా నిర్దేశించుకున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజక వర్గ ప్రజా ప్రతినిధులు,ముఖ్య నాయకులు,యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు,వివిధ అనుబంధ సంఘాల నాయకులు,కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

అక్షర విజేత

## అక్షర విజేత కథనానికి స్పందన.

**కలకుడిమ పంచాయతీలో దోమల నివారణకు చర్యలు.**



**అక్షర విజేత తల్లాడ:**తల్లాడ మండల పరిధిలోని కలకుడిమ పంచాయతీలో ఉన్న అపరిశుభ్రంపై అక్షర విజేత దినపత్రిక ప్రచురించిన ప్రాణాలు పోతున్న మేము చలించాం అనే కథనానికి కలకుడిమ పంచాయతీ అధికారులు స్పందించి అపరిశుభ్రంపై దోమల నివారణకు చర్యలు తీసుకున్నారు. పంచాయతీ సెక్రెటరీ సురేష్ ఆధ్వర్యంలో రోడ్లకు ఇరువైపులా ఉన్న నీటిలో సైడ్ డ్రైనేజీలో దోమల నివారణకు సంబంధించిన ద్రవాన్ని చల్లారు. ఈ పరిణామం పంచాయతీ ప్రజలకు కొంత ఊరటనిచ్చిన డ్రైనేజీ వ్యవస్థ నిర్మాణం వ్యర్థాల తొలగింపు అనే కార్యక్రమం కూడా నిర్వహించి పలు కాలనీలు శుభ్రపరచాలని గ్రామ వాసులు వేడుకుంటున్నారు.

## ఎమ్మెల్యే ని సన్మానించిన విశ్వేశ్వరయ్య స్కూల్ ఛైర్మన్ .



**అక్షర విజేత గద్వాల్ బ్యూరో**గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నందు గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ని ఇటీవలే విశ్వేశ్వరయ్య స్కూల్ ఛైర్మన్ ఎన్నికైన సాయిబాబా శాలువా కప్పి పుష్పగుచ్ఛం ఇచ్చి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ నరహరి శ్రీనివాసులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కురుమన్న, రామాంజనేయులు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అంత్యక్రియలు ఆర్థిక సాయం అందించిన శీను గౌడ్.

**అక్షర విజేత మహబూబ్నగర్ బ్యూరో**బూరుగుపల్లి



గ్రామంలోఅనగా మంగళవారం ఉదయం బొల్లె.గడ్డం ఉషయ్య కొడుకు బొల్లె.భాగ్యయ్య మరణించడం జరిగింది. అదేవిధంగా మన గ్రామ యువకుడు అయినటువంటి. జయప్ప గౌడ్ కుమారుడు శ్రీను గౌడ్ అన్న భాగ్యయ్య కుటుంబాన్ని పరామర్శించారు. అదే విధంగా వారి కుటుంబాన్ని కి 5,000-/- రూపాయలు ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది...

## గంజాయి పట్టివేత

**అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:-**
రైలులో అక్రమంగా తరలిస్తున్న 24 కిలోల గంజాయిని మంచిర్యాల రైల్వే స్టేషన్ లో జీఆర్పీ పోలీసులు పట్టుకున్నారు జీఆర్పీ ఎస్సై సుధాకర్ ఆధ్వర్యంలో సిబ్బంది సోమవారం రాత్రి రైల్వే స్టేషన్ లో తనిఖీ చేస్తుండగా ఒడిస్సాకు చెందిన రామ్ చంద్ర స్వైన్ వద్ద రూ. 6. 08. 500 విలువ చేసే గంజాయి స్వాధీనం చేసుకున్నారు. మరో నిందితుడు కన్హా బాలాజీ స్వైన్ పరారీలో ఉన్నాడు ఈ మేరకుకేసు నమోదు చేసి నిందితుడిని రిమాండ్ కు తరలించారు

## చివరి ఆయకట్టు వరకు నీటి అందించడమే ప్రభుత్వ లక్ష్యం - ఎమ్మెల్యే .

**అక్షర విజేత ధరూర్** గద్వాల నియోజకవర్గం లోని ధరూర్ మండలం పరిధిలో ర్యాలంపాడు రిజర్వాయర్ ద్వారా కుడికాలువకు లిఎమ్మెల్యే బండ్ల కృష్ణమెహన్ రెడ్డి చేతుల మీదుగా కృష్ణమ్మ తల్లి కి పూజలు నిర్వహించి నీటిని విడుదల చేయడం జరిగినది. ర్యాలంపాడు రిజర్వాయర్ నీళ్లు విడుదల చేసే ప్రారంభించి రైతులకు సకాలంలో నీటిని అందించే చేశారు. రైతులు సమన్వయంతో నీటిని వృధా చేయకుండా వినియోగించుకోవాలి అని పేర్కొన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులు, వ్యవసాయానికి అన్నివిధాలుగా అండగా ఉంతుందన్నారు. ప్రస్తుతం వానకాలం కావడంతో రైతులు వ్యవసాయ పనులకు సిద్ధమాయ్యారని, కావున రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సరైన సమయంలో నీటిని విడుదల చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. గత సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా రైతులకు రెండు పంటలకు చివరి ఆయకట్టు వరకు ప్రతి సన్నకారు రైతులకు సాగునీరు అందించాలనే ప్రభుత్వ లక్ష్యం అని తెలిపారు. ఎగువ భాగంలో భారీ వర్షాలు కురుస్తుండటం వల్ల ఐదారు రోజుల్లో జూరాల ప్రాజెక్టు పూర్తిస్థాయిలో నిండుకుంటుందని, తనంతరం రిజర్వాయర్లు నింపుతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గడ్డం కృష్ణారెడ్డి పటేల్



ప్రభాకర్ రెడ్డి, పి ఎ సి ఎస్ ఛైర్మన్ తిమ్మారెడ్డి, మాజీ ఎంపీపీ విజయ్, మాజీ జెడ్పిటిసి ప్రభాకర్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ సుదర్శన్ రెడ్డి రామకృష్ణ నాయుడు, కాంగ్రెస్ పార్టీ నాయకులు సత్యం రెడ్డి, విక్రమ్ సింహారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, డి.ఆర్ విజయ్, భీమ్ రెడ్డి ప్రభాకర్ గౌడ్, డి.వై రామన్న, ఆనంద్ గౌడ, చంద్రశేఖర్ రెడ్డి, రామకృష్ణ రెడ్డి విజయ్ రెడ్డి, నాగన్న, రంగస్వామి ,కురుమన్న , రాఘవేంద్ర రెడ్డి, శ్రీరాములు, ఆనంద్ రెడ్డి, ఆలీ సురేష్, గోవిందు, ధర్మ నాయుడు, సవారన్న పురుషోత్తం రెడ్డి సంతోష్, పూడూరు చిన్నయ్య, రాజు, ఈ ఈ రైముద్దీన్, నీటి పారుదల శాఖ అధికారులు, నాయకులు కార్యకర్తలు యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఉన్నత అధికారుల దృష్టి శూన్యం..??

**పట్టించుకోని అధికారులు..??**

**విషపురుగుల భయంతో విద్యార్థులు,ఉపాధ్యాయులు..!!**

**అంగన్వాడి కేంద్రానికి ఇబ్బందులతో వెళుతున్న పసికందులు..!!**

**గర్భిణీ స్త్రీలు అంగన్వాడి కేంద్రానికి నీళ్లలో అడుగులు వేసుకుంటూ వెళ్లే పరిస్థితి..!!**

**అధికారులపై ఆరోపణ చేస్తున్న ఎమ్మార్పీఎస్**

**జిల్లా ప్రధాన కార్యదర్శి మీసాల నాగరాజు మాదిగ**



**అక్షర విజేత వీపనగండ్ల:**వీపనగండ్ల మండల కేంద్రంలో ఎస్సీ వాడలో ఉన్నటువంటి ప్రాథమిక పాఠశాలలో,అంగన్వాడి కేంద్రంలో విద్య నేర్చుకోవడానికి వెళ్లేటువంటి విద్యార్థులు అనేకమైన ఇబ్బందులు పడుతూ చుట్టుపక్కల పెంటదిప్పలు,పాఠశాల ముందు వర్షపు నీళ్లు నిలువ ఉండడంతో పాఠశాలలోకి వెళ్లాలి అంటే బురదలో కాళ్లు పెడితే తప్ప పాఠశాలలోకి వెళ్లే పరిస్థితి లేదని విద్యార్థుల తల్లిదండ్రులు,కాలనీవాసులు పేర్కొంటున్నారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మీసాల నాగరాజు మాదిగ మాట్లాడుతూ ప్రాథమిక పాఠశాలకు మరియు అంగన్వాడి కేంద్రానికి వస్తున్నటువంటి విద్యార్థులు,పసికందులు పడుతున్నటువంటి ఇబ్బందులను గ్రహించి అధికారుల దృష్టికి తీసుకెళ్లిన పట్టించుకోవడంలేదని ఆగ్రహం చెందుతున్నారు. అదేవిధంగా మండల కేంద్రానికి స్పెషల్ ఆఫీసర్ అయినటువంటి తాసిల్దార్ వరలక్ష్మి కూడా ప్రాథమిక పాఠశాలలో,అంగన్వాడి కేంద్రంలో విద్యార్థులు,పసికందులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్నారని ఎమ్మార్పీఎస్ నాయకులు విమర్శిస్తున్నారు. నీళ్లు నిల్వ,పెంటదిప్పలు,పాఠశాల ముందు గడ్డి



మొలవడం వలన విష పురుగులు పాఠశాలలోకి వస్తున్నాయని ఎన్నిసార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లిన వారు మాత్రం పట్టించుకోవడం లేదు. ప్రభుత్వ పాఠశాలలు ఇలా ఉన్నందున తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలకు పంపకుండా ప్రవేట్ పాఠశాలలపై మొగ్గు చూపుతున్నారని చెప్పుకొచ్చారు. అంగన్వాడి కేంద్రానికి వచ్చే దారిలో కూడా వర్షపు నీళ్ళు నిలువ ఉండడంతో టీచర్లు,ఆయమ్మలు కలిసి పిల్లలు వస్తున్న సమయంలో ఎదురు వెళ్లి పాఠశాలలకు ఎత్తుకొచ్చుకునే పరిస్థితి నెలకొన్నదని ఆరోపణ చేస్తున్నారు. ఇదిలా ఉండగా గర్భిణీ స్త్రీలు మధ్యాహ్నం సమయంలో భోజనం చేయడానికి అంగన్వాడి కేంద్రానికి రావాలి అంటే..?? ఈ బురదలో ఏడ కాలుజారి పడితే దాచిన గర్భం పోతదనే భయంతో బిక్కుబిక్కుమంటూ అడుగులు వేసుకుంటూ వచ్చి మధ్యాహ్నం భోజనం చేసుకొని వెళ్లే పరిస్థితి ఏర్పడిందని గర్భిణీ స్త్రీలు చెప్పుకొస్తున్నారు. విద్య నేర్చుకోవడానికి పంపియ్యాలి అంటే కూడా విష పురుగుల నుండి మరియు నీళ్లు నిలువ ఉండడం వల్లన డెంగి,మలేరియా,టైఫాయిడ్ అనే ప్రాణాంతకమైన జ్వరాలు వచ్చే అవకాశం ఉంటది అని ఆరోపిస్తున్నారు. కాబట్టి పాఠశాలలకు పిల్లల్ని కూడా పంపియలేని పరిస్థితిలో ఉన్నామని తల్లిదండ్రులు చెప్పుకొస్తున్నారు. కాబట్టి ఇప్పటికైనా జిల్లా ఉన్నత అధికారుల స్పందించి ప్రాథమిక పాఠశాల,అంగన్వాడి కేంద్రం చుట్టూ నిల్వ ఉన్నటువంటి నీళ్లను పెంటదిప్పలను,పాఠశాల ముందు ఉన్నటువంటి గడ్డిని తొలగించాలని ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మీసాల నాగరాజు మాదిగ డిమాండ్ చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల ప్రధాన కార్యదర్శి బండారి విష్ణు,ఎంఎస్ఎఫ్ మండల అధ్యక్షులు దయపు కృష్ణ,ఎమ్మార్పీఎస్ నాయకులు పాము నాగులు,మీసాల శివ,గడ్డమీద శ్రీరామ్,దయ్యపు మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## అమ్మమాట అంగన్వాడి బడిబాట

**అక్షర విజేత ఎర్రుపాలెం:**ఎర్రుపాలెం మండలంలోని పెగళ్ళ పాడు గ్రామంలోని వన్, టూ అంగన్వాడి కేంద్రంలో అమ్మ మాట అంగనవాడి బడిబాట ప్రత్యేక ర్యాలీ కార్యక్రమం మంగళవారం స్థానిక ఎంపీటీసీ సగ్గుర్తి కిషోర్ బాబు ర్యాలీని ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ రెండున్నర సంవత్సరాలు చిన్నారులకు అంగన్వాడీ కేంద్రాల్లో నర్సరీ క్లాసులు ప్రారంభించినందున తమ పిల్లలను అంగన్వాడి బడికి పంపిచ్చుటకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని తల్లిదండ్రులకు ఆయన విజ్ఞప్తి చేశారు. పిల్లలకు ఆటపాటలతో కూడిన విద్యను అందించటం జరుగుతుందని దీనివల్ల పిల్లల ఆరోగ్యం మెరుగుపడుతుందని అన్నారు. గ్రామస్తులతో కలిసి తల్లి బిడ్డ సంక్షేమం అంగన్వాడి ఆశయం,ఆటపాటలకు వడి అంగన్వాడి బడి,అంగన్వాడీ ముద్దు ప్రైవేట్ వద్దు, అంగన్వాడీలకు దారి అభివృద్ధికి రహదారి అనే



నినాదాలు చేసుకుంటా భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు గరికపాటి నాగరత్నమ్మ, మోదుగుల వీరమ్మ,స్థానిక పంచాయతీ సెక్రెటరీ వెంకటరమణ,గ్రామ పెద్దలు సగ్గుర్తి వెంకటనారాయణ, వెలుగు గ్రామ సమైక్య మహిళా సభ్యురాలు మట్ట గుంజ అలేఖ్య, బాదినేని వెంకటేశ్వర్లు, షేక్ పకీర్ ఫకీర్ సాహెబ్, తల్లిదండ్రులు అంగన్వాడి సిబ్బంది తో కలిసి ర్యాలీ నిర్వహించి అవగాహన కల్పించారు

తెలుగు జాతీయ దినపత్రిక అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

# జిల్లాలోని గ్రామీణ ప్రాంతాలకు బస్ సౌకర్యం కల్పించాలి

**ఆర్టీసీ డిపో మేనేజర్ మంజులకి వినతిపత్రం అందజేసిన బిజెపి జిల్లా అధ్యక్షుడు రామచంద్ర రెడ్డి.**

**అక్షర విజేత గద్వాల్ బ్యూరో** ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ..జిల్లాలో గ్రామీణ ప్రాంతాలకు బస్సులు రాక ప్రజలు మరియు విద్యార్థినిలు చాలా ఇబ్బందులు ఎదుర్కోంటున్నారు ముఖ్యంగా విద్యార్థులు ఆటోలలో పాఠశాలలకు వెళ్తున్నారు. ఈ ప్రయాణం సురక్షితం కాదు కావున మీరు ఈ విషయాలన్నింటిని పరిగణలలోకి తీసుకొని బస్ లు గ్రామీలు ప్రాంతాలకు బస్సులు ,మరియు బస్టాండ్ ఆవరణలో సి సి రోడ్డు, ముఖ్యంగా అయిజ పట్టణంలో మిని బస్ డిపో,విద్యార్థిలకు బస్ పాస్ కౌంటర్ ఏర్పాటు చేసి, బస్ కి ఎం పి ఎల్ పెంచి డీజిల్ ఖర్చులు తగ్గించాలని కోరు కుంటున్నాము. బస్ సౌకార్యం లేని పలు మండలాలూ అయిజ,గట్టు ,రాజోలి, ఉండవెల్లి, ఇటిక్యాల,అల్లంపూర్ మండలం గ్రామలలో బస్సులు నిలపాలని కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ రామాంజనేయులు ఓబీసీ మోర్చా అధ్యక్షుడు దేవదాస్, బిజెపి సీనియర్ నాయకులు రజక నర్సింలు, డబ్బులేటి నరసింహులు, అల్లంపూర్ ఈశ్వర్,ఓంకార్,కోట్ల వీరేష్, అశోక్ రెడ్డి, గీత రెడ్డి, వెంకటేష్ యాదవ్,లక్ష్మన్ గౌడ్ ,మండల అధ్యక్షుడు జగదీష్ రెడ్డి తదితరులు ఉన్నారు..




# ప్రభుత్వ ఆసుపత్రులలో పూర్తి స్థాయి ఏర్పాట్లతో మెరుగైన వైద్య సేవలు

**జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు దీపక్ తివార**

**అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:-**జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రులు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ప్రజల కొరకు పూర్తి స్థాయి సౌకర్యాలు కల్పించి మెరుగైన వైద్య సేవలు అందించడం జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు దీపక్ తివారి అన్నారు మంగళవారం జిల్లాలోని రెబ్బెన మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి ఆసుపత్రి వార్డులు రిజిస్టర్లు రికార్డులను పరిశీలించారు ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రులు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ఉప కేంద్రాల ద్వారా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడం జరుగుతుందని ప్రజల సౌకర్యార్థం పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు వర్షాకాలం అయినందున అంటువ్యాధులు విష జ్వరాలకు సంబంధించిన మందులను అందుబాటులో ఉంచుకోవాలని త్రాగునీరు ఆహారం విషయాలలో పాటించవలసిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు వైద్యులు సిబ్బంది ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ సమయపాలన పాటించాలని తెలిపారు వాగులు ఉధృతంగా ప్రవహించే సమీప గ్రామాలలో గర్భిణులను గుర్తించి ప్రసవాలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించారు అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో మొక్కలు నాటారు ప్రభుత్వం చేపట్టిన వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా ప్రతి ఒక్కరూ తమవంతుగా మొక్కలు నాటి సంరక్షించాలని భావితరాలకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించాలని అన్నారుఈ కార్యక్రమంలో వైద్యాధికారులు, వైద్యులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



# "కార్మికునికి రావలసిన వేతనం ఇప్పించిన బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్

**అక్షర విజేత, కుత్బుల్లాపూర్ :-** కుత్బుల్లాపూర్ షాపూర్ నగర్ ఇండస్ట్రీ ఏరియా "నువోకో కార్పొరేషన్ లిమిటెడ్ రెడీ మిక్స్" డ్రైవర్ గా రుస్తం ఆన్సరి, డ్రైవర్ గత కొన్ని సంవత్సరాలుగా పని చేయడం జరుగుతుంది...కొన్ని అనివార్య కారణాలవల్ల డ్రైవర్ డ్యూటీ మానేయడం జరిగింది...రెడీమిక్స్ కాంటాక్ట్ శివారెడ్డి డ్రైవర్ కి మే, జూన్ రెండు నెలల, వేత్తనం 40వేల రూపాయలు రావాల్సి ఉండగా డబ్బులు ఇవ్వకుండా, ఏదో రకంగా నిర్లక్ష్యం చేస్తూ డ్రైవర్ ని ఇబ్బంది పెడుతూ పంపించేవాడు, అతనికి ఏం చేయాలో అర్థం కాక ఎవరైతే మనకు న్యాయం చేస్తారో అని తోటి డ్రైవర్ల ద్వారా తెలుసుకొని బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్ అతని గురించి తెలుసుకొని రవి సింగ్ ఆఫీస్ వద్దకు వెళ్లి డ్రైవర్ కి జరిగిన అన్యాయం చెప్పుకున్నారు, ఆ తర్వాత వెంటనే స్పందించిన, రవిసింగ్ హుటాహుటిన, నువోకో కార్పొరేషన్ లిమిటెడ్ కాంటాక్ట్ శివారెడ్డి దగ్గరికి వెళ్లి డ్రైవర్ కు రావలసిన వేతనం గురించి మాట్లాడి, డ్రైవర్ కి మే, జూన్ రెండు నెలల వేతనం 40 వేల రూపాయలు ఇప్పించడం జరిగింది... డ్రైవర్ రుస్తం ఆన్సరీ, మాట్లాడుతూ నాకు న్యాయం చేసిన కార్మిక నాయకుడు రవిసింగ్ కి నా తరపునమ్మ, మా కుటుంబ సభ్యుల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు... ఈ కార్యక్రమంలో అనిల్, సుదర్శన్, జగన్, ప్రేమ్, తదితరులు పాల్గొన్నారు..



# షరతులు లేకుండా రూ.2 లక్షల రుణమాఫీ చేయాలి

**మెదక్ మాజీ ఎమ్మెల్యే పట్లోళ్ల శశిధర్ రెడ్డి**

**అక్షరవిజేత,పాపన్నపేట**ఎన్నికల హామీల్లో ఇచ్చిన విధంగా ఎలాంటి షరతులు లేకుండా రైతులందరికీ రూ.2 లక్షల రుణమాఫీ చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వానికి మెదక్ మాజీ ఎమ్మెల్యే పట్లోళ్ల శశిధర్ రెడ్డి డిమాండ్ చేశారు. పంట రుణాల మాఫీ కి రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన మార్గ దర్శకాలను సవరించి 2లక్షల వరకు రుణమున్న రైతులందరికీ లబ్ధి చేకూర్చే విధంగా ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి శశిధర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. శశిధర్ రెడ్డి మంగళవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ప్రస్తుత నిబంధనల ప్రకారం రాష్ట్ర వ్యాప్తంగా దాదాపుగా 31లక్షల మందికిలబ్ధిచేకూరుతుందన్నారు. అందుకే రేషన్ కార్డు తో ఎలాంటి సంబంధం లేకుండా రుణ మాఫీ చేయాలన్నారు . రీషెడ్యూల్ కు సైతం ఈ పథకాన్ని వర్తింపచేయాలని,రేషన్ కార్డు ను ప్రామాణికంగా తీసుకుంటే ఉమ్మడి కుటుంబం నుంచి విడిపోయిన వారికి రుణమాఫీ వర్తించదని ఆవేదన వ్యక్తం చేశారు. రేషన్ కార్డు కోసం రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు లక్షలాది మంది ప్రజలు ధరకాస్తు చేసుకొని ఎదురు చూస్తున్న విషయాన్ని గుర్తు చేశారు .రుణమాఫీ నుంచి మినహాయించినటువంటి పెదలు,బడుగు బలహీన వర్గాలు ప్రజలు ఎక్కువ సంఖ్యలో ఉన్నారన్నారు. రాష్ట్రంలో గత పదేళ్లుగా బ్యాంకులు రుణాలు ఇచ్చేందుకు ముందుకు రాక పోవడంతో అసలుకు మించి వడ్డీలు పెరిగాయని, అందుకే చాలా మంది రైతలకు రుణం దాదాపుగా 2లక్షలకు పైనే ఉన్నదన్నారు. తక్షణమే అందరు రైతులకు 2లక్షల రుణాన్ని మాఫీ చేసే విధంగా సవరణలు చేపట్టవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వం ను డిమాండ్ చేస్తున్నట్లు శశిధర్ రెడ్డి తెలిపారు.



# జిల్లా కార్యవర్గ సమావేశానికి ఎంపీ డీకే అరుణమ్మ.

**అక్షర విజేత మహబూబ్నగర్ బ్యూరో** బీజేపీ జిల్లా కార్యవర్గ సమావేశం బిజెపి జిల్లా కార్యాలయంలో నిర్వహించారు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మహబూబ్నగర్ ఎంపీ అరుణమ్మ తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ చంద్రశేఖర్ బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రేమ్చందర్ మరియు జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి జిల్లా పదాధికారులు రాజేశ్వర్ శ్రీనివాస్ గౌడ్ జడ్చర్ల నియోజకవర్గం జిల్లా మరియు మండల అధ్యక్షులు పాల్గొన్న డాక్టర్ కోరింగల్ శ్రీకాంత్ అడ్వకేట్.బీజేపీ ఎస్సీ మోర్చా పాలమూరు జిల్లా ప్రెసిడెంట్



# ఎమ్మెల్యే కి వినతి పత్రం అందించిన ముదిరాజ్ మహాసభ నాయకులు



**అక్షర విజేత గద్వాల్ బ్యూరో** గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నందు తెలుగు ముదిరాజ్ మహాసభ సంఘం నాయకులుఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. తెలుగు ముదిరాజులను బిసి-డి నుండి బీసీ ఏ లోకి పున్యదీకరణ చేసి తక్షణమే దానిని బి.సి ఏ లో నన్ను మార్చడం జరగాలి.తెలుగు ముదిరాజు అభివృద్ధి కొరకు కార్పొరేషన్ బోర్డును ఏర్పాటు చేసి నిధులు కేటాయించాలని ఒక చైర్మన్ ని నియమించాలని కోరారు. 50 సంవత్సరాలు నిండిన ముదిరాజ్ మత్స్యకారులకు ఆసరా పింఛన్ సౌకర్యం కల్పించాలి. విద్యలో ఎంతో వెనుకబడి ఉన్న ముదిరాజ్ లను ప్రభుత్వ గురుకుల పాఠశాలలో ప్రాధాన్యత కల్పించాలి ఉచిత చేప పిల్లల పంపిణీలో పథకంలో 100 %శాతం మత్స్యకారులకు చేరువే విధంగా పంపిణీ చేపట్టాలిరాజకీయరంగంలో ముదిరాజ్ లకు ప్రాధాన్యత పెంచాలని కోరారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ముధిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షులు లక్ష్మణ్ , రాయలంపాడు అధ్యక్షులు నరశిములు , కొత్తపాలెం సురేష్ , హరి , సవర్ణ , పరుష , మహేష్ , రవి, దౌలు , నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కొండగట్టులో హనుమాన్ చాలీసా గురించి ప్రవచనం

**అక్షర విజేత మల్యాల కొండగట్టు**తెలంగాణలోని ప్రముఖ పుణ్యక్షేత్రం మల్యాల మండలం ముత్యంపేట గ్రామంలోని శ్రీ కొండగట్టు దేవస్థానం లో మంగళవారం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వేదికపై నైమిశారణ్య పీఠాధిపతి శ్రీ బాల బ్రహ్మేంద్ర స్వామి శ్రీ హనుమాన్ చాలీసా గురించి ప్రవచన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఆలయ అధికారులు వేద పండితులు అర్చకులు భక్తులు పాల్గొన్నారు.



అక్షర విజేత

# యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

**ఎస్ఐ మధుకర్ రెడ్డి**



**అక్షర విజేత గజ్వేల్(మర్కుక్ )** యువత మత్తు పదార్ధాలకు దూరంగా ఉండాలని మర్కుక్ ఎస్ ఐ మధుకర్ రెడ్డి అన్నారు. మంగళవారం రోజున విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండలం లోని వివిధ గ్రామాల్లో యువత గంజాయి ఇతర మత్తు పదార్థాలకు అలవాటు పడి సరదాగా మొదలయ్యే అలవాటుతో చివరికి బానిసలుగా మరి తమ జీవితాలను నాశనం చేసుకోవద్దని సూచించారు. యువత తల్లిదండ్రులు కూడ తమ పిల్లల నడవడికను అలవాట్లను ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలని అన్నారు. 15 సం,,రాల నుంచి 25 సం,,రాల లోపు ఉన్న యువత ఎక్కువగా మత్తుకు ఇతర అలవాట్లకు బానిసవుతున్నారని తెలిపారు. అలాగే గ్రామాల్లో ఎవరైనా గంజాయి విక్రయించిన,సేవించిన తమ దృష్టికి తీసుకురావాలని చెప్పారు. ద్విచక్ర వాహనం పై వెళ్లేటప్పుడు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని అన్నారు. ప్రభుత్వ వ్యతిరేక పనులు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని మండల యువతను హెచ్చరించారు. చిన్నపిల్లలపై లైనిక వేధింపులకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటాం అని మండల ప్రజలకు ఎలాంటి సమస్య ఉన్న పోలీసులకు సమాచారం ఇవ్వాలని విలేకరుల సమక్షంలో తెలియజేరు.

# మెదక్ ఎంపీ రఘునందన్ రావు తో కలిసి మొక్కు తీర్చుకున్న వివిధ మండలాల అధ్యక్షులు,బిజెపి నాయకులు

**అక్షర విజేత గజ్వేల్ :** మెదక్ పార్లమెంట్ అభ్యర్థిగా మాధవనేని రఘునందన్ రావు గెలుపొందిన సందర్భంగా విజయవాడ కనకదుర్గమ్మ వద్దకు పాదయాత్రతో వెళ్లి బిజెపి నాయకులు మొక్కు తీర్చుకున్నరు. మెదక్ పార్లమెంట్ బిజెపి అభ్యర్థి రఘునందన్ రావు గెలుపొందిన సందర్భంగా బీజేవైఎం రాష్ట్ర నాయకులు సంతోష్ గౌడ్ పాదయాత్రతో విజయవాడకు చేరుకొని విజయవాడలోని కనకదుర్గమ్మను ఎంపీ రఘునందన్ రావు తో దర్శించుకుని మొక్కు తీర్చుకున్నారు. తమపై నమ్మకం తో అధిక మెజారిటీతో గెలిపించినందుకు మెదక్ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. మెదక్ ప్రజల అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తామని ఎంపీ రఘునందన్ రావు కొనియాడారు.ఈ కార్యక్రమంలో బిజెపి సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షులు కూడిక్యాల రాములు, బిజెపి గజ్వేల్ పట్టణ, మార్కుక్, జగదేవపూర్, ములుగు, కుకూనూర్ పల్లి మండలాల అధ్యక్షులు సాయిరెడ్డి రాం రెడ్డి, మనోహర్ యాదవ్, దాసరి ఐలయ్య యాదవ్, మన్నే శ్రీనివాస్ ముదిరాజ్, అనుములు సంపత్ రెడ్డి, బిజెపి ప్రధాన కార్యదర్శి సదానందు గౌడ్ లు ఉన్నారు.



# ఎన్ఆర్ఐ కాలనీ అనుమతులు లేని వేంచర్

**అక్కడ గజం ధర రూ.30 వేలు**

**నాన్ లే అవుట్ వేంచర్ లో ప్లాట్ల విక్రయాలు**

**అధికార పార్టీ నాయకుడు కావడంతో**

**పట్టనట్లు వ్యవహరిస్తున్న మున్సిపల్ అధికారులు**

**చోద్యం చూస్తున్న టౌన్ ప్లానింగ్ అధికారులు**



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** నగరంలోని బోధన్ రోడ్డులో ప్రభుత్వ మత్స్య శాఖ ఫిష్ ఫాండ్ డివిజన్ కార్యాలయాల వెనుక ఎన్ఆర్ఐ కాలనీలో అనుమతి లేని వెంచర్ వెలిసింది. అక్కడ అంతా గల్ఫ్ దేశాలకు వెళ్లిన వారు ప్లాట్లను కొనుగోలు చేసి భవనాలు నిర్మించుకోవడంతో ఆ కాలనీకి ఎన్ ఆర్ఐ కాలనీగా పేరు వచ్చింది. అక్కడే కొందరు దశాబ్దాల క్రితం రైతుల నుంచి కొనుగోలు చేసిన వ్యవసాయ భూమిని ప్లాట్లు చేసి విక్రయిస్తున్నారు. అక్కడ 30 వేల గజం పలుకుతుండడంతో ప్రైమ్ ల్యాండ్ అని ల్యాండ్ మార్క్ గా చెబుతున్నారు. కేవలం ఆర్మూర్ రోడ్డులో లేదా హైదరాబాద్ రోడ్డులో మాత్రమే ఆ స్థాయి ధర పలికే క్రయవిక్రయాలు జరుగుతాయని అందరూ ఊహిస్తారు. కానీ బోధన్ రోడ్డులో మాత్రం ఆ స్థాయి ధర ఉందంటే ఎవరూ ఊహించరు. ఎందుకంటే బోధన్ రోడ్డులో డీటీసీపీ అప్రూవల్, నాలా కన్వర్షన్, లేఅవుట్ కలిగిన వెంచర్ లను వెతికినా కనిపించవు. కానీ అక్కడ ఉన్న కాలనీల్లో అదే స్థాయిల్లో ధరలతో ప్లాట్ల క్రయవిక్రయాలు జరుగుతున్నాయి. ప్రధానంగా ప్రభుత్వానికి ఆధాయం వచ్చే విధంగా రూపుదిద్దుకోవాల్సిన ప్రైవేట్ వెంచర్లు కేవలం యజమాన్యాలకు మాత్రమే ఆదాయాన్ని కలిగిస్తున్నాయి. కేవలం నాలా కన్వెన్షన్ తీసుకుని వ్యవసాయ భూములను లేఅవుట్ ప్లాట్లుగా మార్చి విక్రయించే దందా మైనార్టీ ప్రాంతంలో జోరుగా సాగుతుంది. దానికి డిస్ట్రిక్ అండ్ టౌన్ కంట్రి ప్లాన్ విభాగం అప్రూవల్ లేకున్నా, లేఅవుట్ లేకున్నా ప్లాట్లను చేసి విక్రయిస్తున్నారు. ఇప్పుడు అక్కడ ప్లాట్ల ధర గజానికి రూ. 30 వేలు పైచిలుకు కానీ ఎలాంటి అనుమతులు లేకున్నా గ్రేటెడ్ కమ్యూనిటీ మాదిరిగా తయారు చేసి ప్లాట్లను విక్రయించడం కొసమెరుపు. ఎన్ఆర్ఐ కాలనీలో మూడవ విడతగా ప్లాట్ల దందా కొనసాగుతుంది. దాదాపు 50 ప్లాట్లను బహిరంగ మార్కెట్లో విక్రయాలకు పెట్టారు. అక్కడంతా ప్లాట్ల సైజులను ధరలను చూసి వారు ముద్రించిన బ్రోచర్లను చూసి అమాయకులు 'ఈజీగానే బోల్తా పడుతున్నారు. గ్రేటెడ్ కమ్యూనిటీ ప్లాట్ల కొనుగోలకు ఆసక్తి చూపుతున్నట్లు సమాచారం. నిజామాబాద్ నగరంలో బోదన్ రోడ్డు ఆనుకుని ఉన్న ప్రాంతంలో నాన్ లేఅవుట్ ప్లాట్ల క్రయవిక్రయాలు జరుగుతున్నా మున్సిపల్ అధికారులు చూసిచూడనట్లు వ్యవహరించడం విమర్శలకు దారి తీస్తుంది. అక్కడ సంబంధిత వెంచర్ లో నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కు పది శాతం భూమిని రిజిస్ట్రేషన్ చేయాల్సి ఉన్నప్పటికీ ఆ తతంగం ఏమి లేకుండానే మ్యాప్ గీసి ప్లాట్లుగా విభజించి విక్రయాలు చేస్తున్నారు. ఈ విషయం నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ టౌన్ ప్లానింగ్ అదికారులు కానీ నీటి పారుదల శాఖ అధికారులు గానీ, రెవెన్యూ అధికారులు గానీ పట్టించుకోకపోవడంపై విమర్శలు వస్తున్నాయి. సామాన్యులు ఎవరైనా చిన్న ఇళ్ళు కట్టుకుంటే సవాలక్ష కొర్రీలు పెట్టే బల్దియా అధికారులు ఏకంగా వెంచర్ ఏర్పాటు చేసి ప్లాట్లను విక్రయిస్తుంటే ఎందుకు చర్యలు తీసుకోవడం లేదన్న వాదనలు లేకపోలేదు. మొన్నటి వరకు ఉన్న ప్రభుత్వ పెద్దల అండతో ఎలాంటి అనుమతులు లేకుండా ప్లాట్లు విక్రయాలు చేస్తున్నారనే వాదనలున్నాయి. అయితే సంబంధిత వెంచర్ అధికార పార్టీ మైనార్టీ నాయకుడు కావడంతో సంబంధిత అధికారులు పట్టనట్లు వ్యవహరిస్తున్నారనే విమర్శలున్నాయి. కోట్ల రూపాయల లావాదేవిలు జరుగుతున్నా సంబంధిత వెంచర్ లో బల్దియా, రిజిస్ట్రేషన్ శాఖలకు రావాల్సిన ఫీజుకు గండిపడుతున్న అధికార యంత్రాంగం చూసిచూడనట్లు ఉందన్న వాదనలున్నాయి.





# పాండురంగ ఆశ్రమంలో 93వ ఆషాడ ఉత్సవాలు

**అక్షర విజేత గజ్వేల్ :(మర్కుక్ )** మర్కుక్ మండలం భవనందాపూర్ గ్రామంలో పాండురంగ ఆశ్రమంలో 93వ ఆషాడ ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలని ఆలయ పెద్దలు నిశ్చయించుకున్నారు. పాండురంగశ్రమంలో ఆశాడ రాతోత్సవాలు మంగళవారం అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. ఉదయం పుణ్యాహవాచనం గురు ప్రార్థన అనంతరం అఖండ నామస్మరణకు అంకురార్పణ చేశారు. శ్రీ రుక్మిణి పాండురంగ స్వామికి గోక్షిరాభిషేకం పురుష సూక్త పారాయణాలతో నిర్వహించారు. సాయంత్రం రాజన్న సిరిసిల్ల జిల్లా రామాజీపేటకు చెందిన విధు మౌళి శాస్త్రి భక్త బృందంచే చక్రిభజన కనుల పండుగగా సాగింది. మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించి 17వ తేదీ రోజున తొలిఏకాదశి పురస్కరించుకొని స్వామివారికి విశిష్ట పూజలు అఖండ భగవనామము కార్యక్రమాలు జరుగుతాయని,18వ తేదీ రోజున ద్వాదశి అన్నపూజ అఖండ అన్నప్రసాద ఉతరణ కార్యక్రమం జరుగును అని ఆశ్రమ యజమానులు పూజారులు తెలిపారు.



# అవాలతో విష్ణు భగవాన్ అద్భుత చిత్రం

**భక్తిని చాటుకున్న రామకోటి రామరాజు**

**అక్షర విజేత గజ్వేల్:(మర్కుక్ )**తొలి ఏకాదశి పండుగను పురస్కరించుకొని విష్ణు భగవాన్ అద్భుత చిత్రాన్ని అవాలను ఉపయోగించి 3రోజులు శ్రమించి అద్భుతంగా రూపొందించి మంగళవారం నాడు రామకోటి కార్యాలయంలో ఆవిష్కరించి భక్తిని చాటుకున్న శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపక, అధ్యక్షులు రాష్ట్రస్థాయి కళారత్న, భక్తిరత్న అవార్డు గ్రహీత రామకోటి రామరాజు ఈ సందర్భంగా మాట్లాడుతూ హిందువులు జరుపుకునే పండుగలలో తొలి ఏకాదశి పండుగ ఒకటన్నారు. తొలి ఏకాదశి రోజున భక్తి శ్రద్దలతో ఉపవాస దీక్ష చేస్తారన్నారు. విష్ణు భగవాన్ చిత్రాన్ని భక్తులు తిలకించి అద్భుతంగా ఉందని రామకోటి రామరాజును అభినందించారు. రామకోటి వ్రాయని వారు ఎవరన్నా ఉంటే తొలి ఏకాదశి నుండి ప్రారంభించాలని కోరారు.




# అంజన్న సేవలో ఎవరెస్ట్ అధిరోహిని పూర్ణ

**అక్షర విజేత మల్యాల కొండగట్టు**తెలంగాణలోని ప్రముఖ పుణ్యక్షేత్రం మల్యాల మండలం ముత్యంపేట గ్రామంలోని శ్రీ కొండగట్టు ఆంజనేయస్వామిని మంగళవారం ఎవరెస్టు శిఖరాన్ని అధిరోహించిన హుస్నాబాద్ కు చెందిన పూర్ణ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు ఆలయ అధికారులు పూజారులు ప్రత్యేక పూజలు నిర్వహించి శాలువాతో సత్కరించి స్వామివారి ప్రసాదాన్ని అందజేసి ఆంజనేయస్వామి కృప ఎల్లప్పుడు ఉంటుందని ఆశీర్వదించారు.



తెలుగు జాతీయ దినపత్రిక అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

# కమిషనర్ ప్రసన్న రాణి 7 వ వార్డులో పర్యటన.

**అక్షర విజేత సిద్దిపేట** 7వార్డులోని మంగళ్ కాలనీలోని హనుమాన్ దేవాలయం లో అసంపూర్తిగా ఉన్నటువంటి టైల్స్ పని పూర్తి చేయాలని కమిషనర్ దృష్టికి తీసుకువచ్చారు. అంతేకాకుండా వార్డులో గల పలు సమస్యలను వినతి పత్రం ద్వారా కమిషనర్ దృష్టికి తీసుకువచ్చారు. కాలనీలో యు జి డి కనెక్షన్ కొంతమేరకు పూర్తి అవలేదని కాలనీలో యు జి డి పనులు ప్రారంభించి ప్రతి ఇంటికి కనెక్షన్ ఇప్పించాలని కోరారు. కాలనీలో ఇళ్ళ మధ్యలో ఖాళీ స్థలాలు ఉన్నందున పాములు,కీటకాలు వస్తున్నాయని కమిషనర్ దృష్టికి తీసుకురాగా వెంటనే పిచ్చి మొక్కలు, చీదు పెరిగిన ఖాళీ స్థలాల యజమానులకు నోటీసులు జారీ చేయాలని టౌన్ ప్లానింగ్ సిబ్బందికి ఆదేశించారు.పద్మశాలి నగర్ లోని పద్మశాలి కమ్యూనిటీ హాల్ భవనం నిర్మాణం జరిపించాలని కోరారు.వార్డులో శిథిలావస్థకు చేరిన గృహాలకు నోటీసులు జారీ చేయాలని టౌన్ ప్లానింగ్ సిబ్బందికి ఆదేశించారు. వార్డులో పర్యటిస్తున్న సందర్భంలో ప్రజలతో కమిషనర్ మాట్లాడుతూ సమస్యలు ఏమైనా ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ఏమమ్మ ప్రతి రోజు మున్సిపల్ వారి చెత్త వాహనం వస్తుందా మీరు చెత్తను తడి,పొడి,హానికర చెత్తగా వేరు చేసి ఇవ్వాలని అవగాహన కల్పించారు. ప్రతిరోజూ మంచి నీరు వస్తున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. వర్షాకాలం దృష్ట్యా ఇంటి ఆవరణలో టైర్ లు,హౌజ్ లు వంటి వాటిలో నీరు నిల్వ ఉంచకుండా చూసుకోవాలన్నారు. నీరు నిల్వ ద్వారా దోమల వ్యాప్తి చెంది మలేరియా,డెంగ్యూ వంటి వ్యాధులు వస్తాయని కావునా పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు ముత్యాల బుచ్చిరెడ్డి,అధికారులు మాధవి (సానిటరీ ఇన్స్పెక్టర్) తదితరులు పాల్గొన్నారు.



# త్వరలో టిఆర్ఎస్ బిజెపిలో విలీనం అవుతుంది

**రూరల్ ఎమ్మెల్యే డా.భూపతిరెడ్డి**

**అక్షర విజేత,నిజామాబాద్ సిటీ :** త్వరలోనే టిఆర్ఎస్ బిజెపిలో విలీనం అవుతుందని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డా.భూపతిరెడ్డి అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత వారం రోజులుగా బిఆర్ఎస్ కు చెందిన మాజీ మంత్రులు కేటీఆర్, హరీష్ రావులు ఢిల్లీలో బిజెపి పెద్దలతో మంతనాలు జరుపుతున్నారని ఆయన అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి బిజెపి బీఆర్ఎస్ కు చెందిన నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని పడకొడతామని వ్యాఖ్యలు చేశారని ఆయన గుర్తు చేశారు. రైతు రుణమాఫీని కొందరికి వర్తింప చేస్తున్నారని బిజెపి ఫ్లోర్ లీడర్ మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతున్నారని, బిజెపి పాలిత రాష్ట్రాల్లో రుణమాఫీ ఎక్కడైనా చేశారా అని ఆయన ప్రశ్నించారు. పేద మధ్యతరగతి రైతులకు రుణమాఫీ చేయాలని సంకల్పంతో కాంగ్రెస్ ప్రభుత్వము సన్నకారు రైతులకు రెండు లక్షల రుణమాఫీని చేయడానికి సంకల్పించింది అన్నారు. అలాగే రుణమాఫీ పై మాజీ మంత్రి హరీష్ రావు కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల నోట్లో మట్టి కొడుతుందని ఆరోపించడం సరైంది కాదన్నారు. నిజామాబాద్ పార్లమెంట్ సభ్యుడు ధర్మపురి అరవింద్ సైతం రుణమాఫీ పై కాంగ్రెస్ ప్రభుత్వం పై విమర్శలు గుప్పిస్తున్నారని అది సరైంది కాదన్నారు. అరవింద్, జిల్లాకు తీసుకు వస్తానన్న పసుపు బోర్డు ఎక్కడ, పరిశ్రమలు తీసుకొచ్చావా అని ఆయన ప్రశ్నించారు. దేశంలోని 15 రాష్ట్రాల్లో ప్రభుత్వాలను పడగొట్టిన ఘనత బిజెపి పార్టీకే దక్కిందని, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి గుర్తుకు లేదా అని ఆయన ప్రశ్నించారు. టిఆర్ఎస్ పార్టీకి చెందిన రాజ్యసభ సభ్యులను బిజెపిలో కలుపుకోవాలని మంతనాలు చేయడం లేదా అని ఆయన అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధిని చూసి టిఆర్ఎస్ పార్టీకి చెందిన ఎమ్మెల్యేలు, కాంగ్రెస్ పార్టీలో చేరితే విమర్శలు చేయడం సరైంది కాదన్నారు. 10 ఏళ్ల టిఆర్ఎస్ పాలనలో నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు లేవన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక 30 వేల ఉద్యోగాలు ఇచ్చిందని ఆయన పేర్కొన్నారు. రైతుబంధు పథకంలో 26 వేలకోట్ల రూపాయల అవినీతి జరిగిందని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతి జరిగిందన్నారు. ప్రభుత్వం




డీఎస్సీని నిర్వహిస్తుంటే కొన్ని రాజకీయ పార్టీలు, పరీక్షను నిర్వహించకుండా నిరుద్యోగ యువతతో ఆందోళనలు తీస్తుందని ఆయన ఆరోపించారు. టీచర్ల బదిలీలను బి ఆర్ ఎస్ చేపట్టలేదని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిందన్నారు. ఎన్నికల ప్రచార సందర్భంగా కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఏకాకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేస్తామని హామీ ఇవ్వడం జరిగిందని, అందులో భాగంగానే తొందరలోనే రుణమాఫీ చేయడం జరుగుతుందని, అందులో భాగంగానే 567 జీవో విడుదల చేయడం జరిగిందన్నారు. సుమారు 32 వేల కోట్ల రూపాయల రుణమాఫీని రైతులకు అందించడం జరుగుతుందన్నారు దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో రైతు రుణమాఫీ చేయడం జరిగిందని, మళ్లీ ఇప్పుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హయాంలో ఏకకాలంలో రుణమాఫీ చేయడం జరుగుతుందన్నారు. గతంలో ఆరోగ్యశ్రీ ఐదు లక్షలు ఉండగా, దాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం పది లక్షలు రూపాయలకు పెంచిందన్నారు. మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించామన్నారు. 500 రూపాయలకే ఉచిత సిలిండర్లు అందించడం జరుగుతుందన్నారు. 2 యూనిట్ల లోపు ఉన్న వారందరికీ గృహ జ్యోతి ద్వారా కరెంట్ బిల్లులు కట్టే అవకాశం లేకుండా చేశామన్నారు. వరి ధాన్యానికి గిట్టుబాటు ధర 2300 రూపాయలు అందిస్తున్నామని, సన్న రకం ధాన్యానికి 500 రూపాయలు అందిస్తున్నామన్నారు. 2018- 22 రుణాలు తీసుకున్న వారందరికీ వర్తిస్తుందన్నారు. ఈ సమావేశంలో పీసీసీ ప్రధాన కార్యదర్శి గడుగంగాధర్, కిసాన్ కేర్ జిల్లా అధ్యక్షుడు ముప్పగంగారెడ్డి, మైనార్టీ నాయకుడు జావిద్ అత్తర్, డిసిసి ప్రధాన కార్యదర్శి వెల్మ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## లింగ నిర్ధారణ పరీక్షలు చేసే వారిపై

# కఠినమైన చర్యలు తీసుకుంటాం.

**జిల్లా వైద్య శాఖ అధికారి భాస్కర్ నాయక్.**

**అక్షర విజేత/ఉమ్మడి ఖమ్మం బ్యూరో**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్. ఎల్. భాస్కర్ నాయక్ ఆధ్వర్యంలో, గర్భస్థ లింగ నిర్ధారణ చట్టం 1994 ఆక్ట్ పీ.సీ .అండ్. పి. ఎన్ డి. టి. సంబంధించి అడ్వైజరీ కమిటీ మీటింగ్ నిర్వహించడం జరిగింది, ఈ మీటింగ్ లో కమిటీ వారు కొన్ని ముఖ్య నిర్ణయాలు తీసుకోవడం జరిగింది ,ఎవరైనా ఈ యొక్క యాక్ట్ ను అతిక్రమించి లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు, అదేవిధంగా సరైన కారణం లేకుండా అబార్షన్ నిర్వహిస్తే వారిపై కూడా కఠిన చర్యలు తప్పవని, కమిటీ నిర్ణయించింది, ఎవరికైనా పర్మిషన్ ఇస్తే అన్ని రకాల ధ్రువపత్రాలు సమర్పిస్తేనే వారికి పర్మిషన్ ఇవ్వాలని నిర్ణయించారు .దీనిపై ప్రజలకు అవగాహన



కల్పించుట కొరకు ఐ.యి. సి మెటీరియల్ ప్రింట్ చేసి పంపిణీ చేయాలని కోరారు, ఈ కార్యక్రమంలో పి. ఓ. ఎం. సి .హెచ్. డాక్టర్. చైతన్య , డాక్టర్. అనూష, పార్వతి అడ్వకేట్ ,డాక్టర్ కోరా శ్రీ యాదవ్,ఎండి అజ్గర్ హుస్సేన్ డిపిఆర్ఓ,ఎం.డి, ఫైయాస్ మోహిద్దీన్ డిప్యూటీ, డెమో, పి శ్రీనివాసరావు డి.పి ఎం . ఓ,టి. విజయ్ కుమార్ హెచ్ ఈ, పి. బేబీ ,తదితరులు పాల్గొన్నారు.

# రుణమాఫీ అందరికీ వర్తింపజేయాలి

**తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు ఎండి వలిపాషా**



**అక్షర విజేత దమ్మపేట :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం విలేకరుల సమావేశంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు వలి పాషా మాట్లాడుతూ, పాత అహణిలు మీద తీసుకున్న రుణాలు రద్దు చేయాలి.పాత పాసుబుక్కులు మీద తీసుకున్న రుణాలు రద్దు చేయాలి.రేషన్ కార్డుతో సంబంధం లేకుండా రుణాలు రద్దు చేయాలి.అంతేకాదు రెండు లక్షల 50 వేలు ఉంటే పై 50 వేలు కట్టాలని నిబంధన తీసేయాలి. రైతు భరోసా వెంటనే వేయాలి.తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న రైతు రుణమాఫీ హర్షించదగ్గ విషయం కానీ. ఒక ఇంట్లో ఇద్దరికీ ఉంటే ఇద్దరికీ రద్దు చేసే విధంగా ప్రభుత్వం చొరవ తీసుకోవాలి దమ్మపేట మండలంలోని రైతులను తెలంగాణ ప్రభుత్వం ఆదుకోవాలని తెలుగుదేశం పార్టీ తరఫున డిమాండ్ చేస్తున్నామని అన్నారు, ఈ కార్యక్రమంలో దమ్మపేట మండల తెలుగుదేశం పార్టీ తెలుగు రైతు మండల అధ్యక్షులు గడ్డిపాటి సత్యం. దమ్మపేట సొసైటీ ఉపాధ్యక్షులు కట్టం ఎర్రప్ప. కణతి లక్ష్మణుడు. సోనం శ్రీను. తదితరులు పాల్గొన్నారు,

# వీణాదరి పాఠశాల విద్యార్థి హర్షవర్ధన్ బాసర ట్రిపుల్ ఐటీ కి ఎంపిక

**అక్షర విజేత,చొప్పదండి:** చొప్పదండి మండల కేంద్రంలోని



వీణాదరి పాఠశాలకు చెందిన హర్షవర్ధన్ అనే విద్యార్థి గత సంవత్సరం నిర్వహించిన పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో 10 జీపీఏ సాధించి, అత్యంత ప్రతిష్టాత్మకమైన బాసర ట్రిపుల్ ఐటీ కి ఎంపికైనట్లు కరస్పాండెంట్ తిప్పర్తి శ్రీనివాస్ తెలియజేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటుచేసిన అభినందన సభలో పాఠశాల కరస్పాండెంట్, ట్రిపుల్ ఐటీ కి ఎంపికైన విద్యార్థి హర్షవర్ధన్ ను పుష్పగుచ్ఛముతో అభినందించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ మాట్లాడుతూ విద్యార్థులు ఒక లక్ష్యాన్ని ఏర్పరచుకొని లక్ష్యసాధన కోసం, ప్రణాళికాబద్ధంగా నిరంతరం కృషి చేయాలని అన్నారు. అంతేకాకుండాపాఠశాల సిబ్బంది మరియు తల్లిదండ్రులు అందించిన సహకారంతో ప్రతి సంవత్సరం అత్యున్నత విద్యా ప్రమాణాలను సాధిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమములో పాఠశాల ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# భారీ వర్షంతో కోతకు గురైన బ్రిడ్జి

**అక్షర విజేత మల్యాల కొండగట్టు** మల్యాల మండల కేంద్రం నుండి సర్వాపూర్ వెళ్లే రోడ్డు మార్గంలోని బ్రిడ్జి సోమవారం కురిసిన భారీ వర్షానికి కోతకు గురై ప్రమాదకరంగా మారింది అధికారులు సత్వరమే స్పందించి డోరెమల్ల మరమ్మత్తులు చేపట్టి ప్రమాదాలు జరగకుండా చూడాలని స్థానికులు కోరుతున్నారు.



అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

## 18న రైతుల ఖాతాల్లోకి లక్షలోపు పంట రుణమాఫీ నిధులు

సంబరపడుతున్న రైతులు



అక్షరవిజేత, పాపన్నపేటతెలంగాణ రాష్ట్రంలో పంట రుణమాఫీకి సంబంధించి లబ్ధిదారుల బ్యాంకు ఖాతా ల్లో జూలై 18న నగదును తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జమచేయనున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించడంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తూ సంబరపడుతున్నారు.పంట రుణమాఫీకి సంబం ధించిన మార్గదర్శకాలను జూలై 15న ప్రభుత్వం విడుదల చేసింది. రుణ మాఫీ డబ్బులు విడుదలైన రోజునే రైతు వేదికల్లో రుణమాఫీ లబ్ధిదారులతో సంబరాలు జరుపుకోను న్నారు. తెల్ల రేషన్ కార్డు ప్రామాణికం కాదని, రైతుల పంట రుణాలమాఫీ రైతు పట్టాపాస్ బుక్ ల ఆధారంగానే చేస్తామని సీఎం ప్రకటించారు. మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ లు,ప్రజాప్రతి నిధులు ఈ సంబరాల్లో పాల్గొంటారు. రుణమాఫీ నిధులు పక్కదారి పట్ట కుండా చర్యలు తీసుకో వాలని బ్యాంకర్లకు ప్రభు త్వం స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది.రుణమాఫీ కోసం ప్రభుత్వం విడుదల చేసిన నిధులను ఇతర ఖాతాల్లో జమచేసు కుంటే బ్యాంకర్ల పైన కఠిన చర్యలు తీసుకుంటామని ప్రభుత్వం సీరియస్ గా హెచ్చరించింది.

## ఇంద్రకంటి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం

అక్షర విజేత వీపనగండ్ల: వీపనగండ్ల మండల పరిధిలోని



సంగినేనిపల్లి గ్రామంలో మంగళవారం నాడు ఇంద్రకంటి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మొహరం పండుగ సందర్భంగా ఇంద్రకంటి వెంకటేష్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొహరం పండుగను గ్రామ ప్రజలు కుల మతాలకు అతీతంగా జరుపుకోవాలని సాంప్రదాయ పద్ధతుల ప్రకారం ఉండాలని గ్రామ ప్రజలకు సూచించారు.ఈ కార్యక్రమంలో మీసాల మోహన్, కుర్మయ్య,ఎండి మైను,నాగరాజు,బాలరాజు, రాముడు,సైదుల్,ఇంద్రకంటి కిష్టయ్య,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఆంజనేయ స్వామిని దర్శించుకున్న జడ్జీలు

అక్షర విజేత మల్యాల కొండగట్టుతెలంగాణలోని ప్రముఖ పుణ్యక్షేత్రం మల్యాల మండలం ముత్యంపేట గ్రామంలోని శ్రీ కొండగట్టు ఆంజనేయస్వామిని మంగళవారం మల్కాజిగిరి సీనియర్ సివిల్ జడ్జి జీవీ మహేష్నాథ్,సిద్దిపేట్ జూనియర్ సివిల్ జడ్జి జిఎంఎఫ్సి పి చందన కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు ఆలయ అధికారులు అర్చకులు వారికి ఘన స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం శాలువాతో సత్కరించి స్వామివారి ప్రసాదాన్ని అందజేసి ఆశీర్వదించారు.

## పట్టణంలో డ్రైన్ల నిర్మాణాలు చేపట్టేలా చర్యలు తీసుకోవాలి

రాష్ట్ర మార్క్ఫెడ్ డైరెక్టర్, డీసీఎంస్ చైర్మన్ కొత్వాల

అక్షర విజేత పాల్వంచ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ పట్టణంలోని అన్ని ప్రాంతాల్లో డ్రైన్ల నిర్మాణాలు చేపట్టేలా చర్యలు తీసుకోవాలని డీసీఎంస్ చైర్మన్, రాష్ట్ర మార్క్ఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు మున్సిపల్ అధికారులను కోరారు. మంగళవారం పాల్వంచ మున్సిపాలిటీలోని శివనగర్, గట్టాయిగూడెం ప్రాంతాలకు చెందిన కేటీపీస్ కార్మికులతో పాటు కొత్వాల మున్సిపల్ కమీషనర్ అజ్మీరా స్వామి ని కలిశారు.ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ, ఇటీవల కురిసిన వర్షాల వలన లోతట్టు ప్రాంతాలైన రాతిచెరువు బంజారా, శివనగర్ ప్రాంతాల్లోలి డ్రైన్ల లేకపోవడం వలన ఇండ్లలోకి నీరుచేరి ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఎక్కువగా ఆయా ప్రాంతాల్లో కార్మికులు నివసిస్తున్నారని అన్నారు. రానున్న రోజుల్లో వర్షపాతం ఎక్కువగా ఉండటం వలన ప్రాంతాలు జలమయ్యే ప్రమాదం ఉన్నందున, కచ్చా కాలువలలో పూడిక తీయించి, వర్షపు నీరు నిల్వలేకుండా చేయాలనీ కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ అజ్మీరా స్వామి, డి ఈ మురళి, కేటీపీస్ కార్మికులు పాల్గొన్నారు



## మహిళా శక్తి కుట్టు కేంద్రాలను పరిశీలించిన డిఆర్డిఓ

అక్షర విజేత మల్యాల కొండగట్టుమల్యాల మండలం ముత్యంపేట గ్రామ పరిధిలో ఏర్పాటుచేసిన మహిళ శక్తి కుట్టు కేంద్రాన్ని మంగళవారం జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సంపత్ రావు,( డిఆర్డిఓ) పరిశీలించారు,స్కూల్ యూనిఫామ్స్ త్వరగా కుట్టి విద్యార్థుల కు అందించాలని ఏపిఎం రాజయ్య కు తెలిపారు.మహిళలు అవకాశాన్ని వినియోగించుకొని ప్రభుత్వం ద్వారా వివిధ రకాల డిపార్ట్మెంట్ యూనిఫార్మ్ స్టిచింగ్ చేసి అదనపు ఆదాయం పొందాలని సెంటర్ నిర్వాహకులకు తెలియచేశారు.ప్రభుత్వం ఈ సంవత్సరం స్కూల్ యూనిఫార్మ్ మహిళ సంఘాల ద్వారా కుట్టించాలి అని ఆదేశించడం జరిగింది ఇందులో భాగంగా మాల్యాల్ మండలం లోని 3579 మంది విద్యార్థులకు 2 జతల చొప్పున కుట్టి ఇవ్వడానికి గాను విద్యాశాఖ ద్వారా మండల సమాఖ్య కు క్లాత్ ఇవ్వడం జరిగిందని మండల సమాఖ్య లో యూనిఫార్మ్ బల్క్ కట్టింగ్ చేసి మహిళ సంఘాల ద్వారా ముత్యంపేట,తాటిపెల్లి,రామన్నపేట తాటిపల్లి,రామన్నపేట,రాంపూర్ లలో ఏర్పాటు చేసిన కుట్టు కేంద్రాల ద్వారా స్టిచింగ్ చేసి ఇది వరకే పాఠశాల కు 1 జత యూనిఫార్మ్ 3579 మంది విద్యార్థుల కు అందించడం జరిగింది అలాగే ఇంకో జత యూనిఫామ్ ఈ నెల చివరి వరకు అందచేయడానికి ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం రాజయ్య,కమ్యూనిటీ కో ఆర్డినేటర్ కృష్ణ మోహన్,వివోఏ సుధ, సెంటర్ నిర్వహకురాలు రామ పాలుకొన్నారు.



## రూ.16,000 వేల గుట్కాలు స్వాధీనం



అక్షర విజేత గజ్వేల్ :(మర్కుక్ )ప్రభుత్వం నిషేధించిన వివిధ రకాల గుట్కా ప్యాకెట్లు,విలువ 16,000 రూపాయలు పట్టుకున్న సిద్దిపేట టాస్క్ ఫోర్స్ మరియు మర్కుక్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. మర్కుక్ పోలీస్ స్టేషన్ పరిధిలో కరకపట్ల గ్రామంలో 1 మోహన్ లాల్, 2 కుమావత్ మహేందర్, ఇరువురు వారి కిరాణా షాపులలో ప్రభుత్వం నిషేధించిన వివిధ రకాల గుట్కా ప్యాకెట్లు ఉన్నాయని నమ్మదగిన సమాచారంపై సిద్దిపేట టాస్క్ ఫోర్స్ అధికారులు సిబ్బంది మర్కుక్ పోలీసులు కలసి వెళ్లి తనిఖీలు చేయగా ప్రభుత్వం నిషేధించిన వివిధ రకాల గుట్కా ప్యాకెట్లు మొత్తం గుట్కా ప్యాకెట్ల విలువ 16,000 గలవి పట్టుకున్నారు.మర్కుక్ పోలీసులు కేసు నమోదు చేసి పరిశోధన ప్రారంభించారు.ఈ సందర్భంగా టాస్క్ ఫోర్స్ పోలీస్ అధికారులు, మాట్లాడుతూ పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం జిల్లాలో ఎక్కడైనా ప్రభుత్వ అనుమతి లేకుండా ఇసుక, పిడిఎస్ రైస్ అక్రమ రవాణా చేసిన నిల్వ ఉంచిన, చట్ట ప్రకారం కేసులు నమోదు చేసి చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



జిల్లాలో జూదం, గ్యాంబ్లింగ్ చట్ట వ్యతిరేక కార్యక్రమాలపై ప్రభుత్వం నిషేధించిన గుట్కాలపై పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. గ్రామాలలో,పట్టణాలలో ఇసుక, అక్రమ రవాణా చేసిన, పిడిఎస్ రైస్ అక్రమంగా దాచిపెట్టిన రవాణా గ్యాంబ్లింగ్, పేకాట, ప్రభుత్వం నిషేధించిన గుట్కాలు కలిగి ఉన్నా రవాణా చేసిన మరిఏదైనా చట్ట వ్యతిరేకమైన కార్యక్రమాలు ఎవరైనా నిర్వహిస్తున్నట్లు తెలిస్తే చట్టపరమైన కేసులు నమోదు చేసి రిమాండ్కు పంపించడం జరుగుతుందని జిల్లా వాసులను హెచ్చరించారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన తాజా మాజీ ఎంపీపీ పాండు గౌడ్

అక్షర విజేత గజ్వేల్:(మర్కుక్ )సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం పాములపర్తి గ్రామంలో బొడ్డు బాలమల్లు అనారోగ్యంతో మరణించగా విషయం తెలుసుకున్న మర్కుక్ మండల తాజా మాజీ ఎంపీపీ తండా పాండు గౌడ్ మంగళవారం మృతుని కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపి ఆర్థిక సహాయం అందజేశారు. వారితో పాటు, కరుణాకర్, మ్యాకల శ్రీనివాస్, బొడ్డు స్వామి, ఎల్లం మధు, సంతోష్, మహేష్ రమేష్, బొమ్మ యాదగిరి, వెంకటేష్ తదితరులు ఉన్నారు.



Printed, published and owned by B.ANILKUMAR,H.NO 2-6 , tharigoppula, jangaon dist ; pin : 506224 , Telangana state, published at DAIWIK PUBLICATIONS PVT.LTD.Printed at SNEHITHA PRINTERS ,HNO :2-6 , tharigoppula ,jangan Dist .Pin 506224 , Telangana state . Editor B.ANILKUMAR ,RNI NUMBER TELTEL/2021/81079 ,Cell :7702866885 , vijethatelugudaily@gmail.com